ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 19, ఆగస్టు 2026 | 16 పేజీలు






# ప్రయివేట్ విద్యపై..
# నియంత్రణెక్కడ?

వార్షిక ఆర్థిక నివేదికలు గాలికొదిలారు

ఆడిటింగ్ అంశాలు దాచేస్తున్నారు

ఏడాది గడిచినా నేటికీ సమర్పించని వయనం

పారదర్శకత శూన్యం

ఫీజుల వసూళ్ళ వివరాలెక్కడ

సిబ్బంది వేతనాలు చట్టబద్ధంగా ఉన్నాయా

రిపోర్ట్స్ సకాలంలో ఇవ్వడంలేదంటున్న ఏంఈఓ

2వ పేజీలో...

## అశ్వారావుపేటలో దారితప్పిన పాఠశాలలు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

**అశ్వారావుపేట పట్టణంలోని పలు ప్రైవేటు విద్యా సంస్థల నడత అనేక అనుమానాలకు తావిస్తున్నదనే విమర్శలు నానాటికీ పెరుగుతున్నాయి. నిజానికి ప్రతీ ఏటా కనీసం జూలై నాటికైనా ఆయా పాఠశాలల ఆర్థిక లావాదేవీల వివరాలను సంబంధిత మండల విద్యాశాఖకు విధిగా సమర్పించాల్సి ఉండగా ఈ మండలంలో గత ఏడాది నివేదికలను కొందరు మాత్రమే తమకు ఇప్పుడిప్పుడే ఇస్తున్నారని మండలవిద్యాధికారి కృష్ణయ్య ప్రభాతవార్తకు చెప్పారు.**




దీన్నిబట్టి చూస్తే అర్థమవుతున్నది ఏమంటే అసలీ యాజమాన్యాలకే క్రమశిక్షణ లేదని. దాన్నలా ఉంచితే పారదర్శకత మచ్చుకైనా కనిపించడంలేదు కదా. తెలంగాణాలోని ప్రైవేటు పాఠశాలల నిర్వహణకు ఈరాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అనేక మార్గదర్శకాలు రూపొందించింది. పారదర్శకత ప్రధానోద్దేశ్యంగా రూల్ 11 ఆఫ్ జిఓఎంఎస్ నెంబర్: 1, జిఓఎంఎస్ నెంబర్: 46 (పిఎస్2) తేది: 01.01.1994 ద్వారా చట్టబద్ధమైన నియమ నిబంధనలను రూపొందించారు. విద్యని వ్యాపారంగా మార్చకుండా ఈ ఉత్తర్వులు నియంత్రిస్తూ ఉంటాయి. పాఠశాలల్లో చేరే విద్యార్థినీ విద్యార్థుల నుంచి ఎంత ఫీజులు వసూలు




మణుగూరు ఐటీఐ-ఏటీసీ విద్యార్థుల నూతన ఆవిష్కరణలు

# అభినందనీయం

రాష్ట్రవ్యాప్తంగా 119 ఏటీసీ విద్యార్థుల మధ్య ఇన్నోవేషన్ పోటీలు

అత్యుత్తమ ఆవిష్కరణలకు అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలు

విద్యార్థులు పార్థసారథి, స్ఫూర్తి తయారు చేసిన ఈవీ లకు కమర్షియల్ సపోర్ట్

టాటా సంస్థ ద్వారా 100 మంది విద్యార్థులకు, టామ్ కామ్ ద్వారా జర్మనీ, జపాన్లలో ఉపాధి

గిరిజన ప్రాంత యువ రైతుల కోసం త్వరలో వ్యవసాయ సాంకేతిక కోర్సులు

రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18:** మణుగూరు ప్రభుత్వ ఐటీఐ-అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనులు, భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో ఏర్పాటు చేసిన నూతన ఆవిష్కరణల అభినందన సభకు




2వ పేజీలో...

## ప్రభుత్వ విద్యా ప్రమాణాల పెంపు



16వ పేజీలో...

**మౌలిక వసతుల బలోపేతానికి ప్రాధాన్యత**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం ఆగస్టు 18, ప్రభాతవార్త:

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలు వేదికలుగా నిలవాలని, ప్రభుత్వ విద్యా ప్రమాణాల పెంపుతో పాటు మౌలిక వసతుల బలోపేతా నికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్

## దిశా కమిటీ భేటీ.. అభివృద్ధి పనులపై
# కీలక ఆదేశాలు

వైద్యం, తాగునీరు, విద్యకు ప్రాధాన్యం..

కేంద్ర పథకాల అమలులో జాప్యానికి చెక్

దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

**కొత్తగూడెం, ఆగస్టు 18 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో కేంద్ర పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రులకు అవసరమైన సిటీ స్కాన్, ఎంఆర్ఐ తదితర వైద్య పరికరాల కొనుగోలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీ సూచించారు. ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు. గురుకులాలు, పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ప్రతి వారం కనీసం ఐదు పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రైవేటు విద్యపై నియంత్రణెక్కడ ?

### మొదటి పేజీ తరువాయి..

చేస్తున్నారు.,ఇందులో ట్యూషన్ ఫీజెంత., ఆ వివరాలను అందరికీ కనిపించేలా డిస్ప్లే చేస్తు న్నారా లేదా., బోధన బోధనేతర సిబ్బంది వేతనాల వివరాలేమిటి., యాజమాన్యాల ఆదాయ వ్యయాల ఆడిట్‌నివేదికలేమిటి., అనే అంశాలను ఏటా యదా విధిగా ప్రభుత్వానికి సమర్పించాల్సి ందే. కానీ పోయిన సంవత్స రపు రిపోర్టులు ఇప్పటిదాకా ఇవ్వకపోవడానికి గల కారణాలేమిటో వాళ్ళే చెప్పాలి. ఎందుకు జాప్యం జరుగుతున్నది. ఏఈడాది జూలై 18న తెలంగాణా పాఠశాల విభాగం ఉన్నతాధికారులు ఈవిషయంలో కఠాకండిగా వ్యవహరించాలని ఆర్‌జెడిలు, డిఈఓ లను ఆదేశించారు. అయినా ఫలితం కనిపించడం లేదు. అశ్వారావుపేట మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల నిర్లక్ష్యంపై ఆశాఖ ఎందుకు జాలి చూపుతున్నదో అర్థంకాదు. తక్షణం ఆ యాజమాన్యా లకు షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలి. ఐనా ఇప్పటిదాకా ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. రూల్11 ఆఫ్‌ది స్టేట్ ఎడ్యుకేషన్ గైడ్‌లైన్స్ ఏన్యువల్ ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్స్ (ఎఎఆర్‌ఎస్), అక్కౌంట్ సర్టిఫికెట్లతో పాటుగా సమర్పించకపోతే ఆ పాఠశాల గుర్తింపుని తక్షణం రద్దు చేయాలని కూడా నిబంధనలు న్నాయి. కానీ ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరు. యాజమాన్యాల ఇష్టారాజ్యంగా నడుస్తున్నదనే విమర్శలున్నాయి. దీనివల్ల ఏం జరుగుతున్నదంటే., అత్యధిక ఫీజులేమైనా వసూల్‌చేసి నిజాలు దాచేస్తున్నారా అనే అనుమానాలకు తావిస్తున్నది. ఇదే విష యాన్ని కొందరు యజమానుల వద్ద ప్రస్తావిస్తే., తమకు న్యాయంగా రావాల్సి న ఫీజులే రావడం లేదని., అలా అని విద్యార్థుల తలితండ్రుల్ని బలవంతం చేయలేకుండా ఉన్నామని., ఆర్థికంగా చాలా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. అందులో వాస్తవాలు లేవని చెప్పలేము. నిజాలే అయి ఉండొచ్చు. అంత మాత్రాన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ రూపొందిం చిన నియమ నిబంధనలను పాటించకుండా ఉంటే., వీళ్ళేదో తప్పు చేస్తున్నారనే అనుమానాలు సహజంగా వస్తాయి కదా. అందువల్ల ఇప్పటికైనా సకాలంలో వార్షిక ఆర్థిక నివేదికలు సమర్పించి నిజాయితీని నిరూపిం చుకోవాలి.

## దిశా కమిటీ భేటీ.. అభివృద్ధి పనులపై కీలక ఆదేశాలు

### మొదటి పేజీ తరువాయి..

గిరిజన ప్రాంతాల్లోని 124 ఐసోలేటెడ్ ఆవాసాలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిం చాలని మహబూబాబాద్ ఎంపీ పి.బలరాం నాయక్ సూచించారు. అటవీ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్, రహదారులు, పట్టా భూముల సమస్యలను ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని రామసహాయం రఘురాం రెడ్డి ఆదేశించారు.అమృత్ పథకం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, పైప్‌లైన్ పనులతో దెబ్బతిన్న రహదారులను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అమృత్ పనులు నెమ్మదిగా సాగుతున్న విషయాన్ని రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ తెలిపారు. పీఎంఏవై కింద మంజూరైన 1,590 ఇళ్ల చెల్లింపుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉపాధి హామీ కింద రూ.17 కోట్ల వేతనాలు, రూ.50 కోట్ల మెటీరియల్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. మహబూ బాబాద్ ఎంపీ పి. బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో పడకల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల మంత్రులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయి నుంచి సంపూర్ణ నివేదిక అందలేదని తెలిసిందని, అవసరమైన వైద్య పరికరాలు, ఇతర అవసరాలకు సంబంధించి సమగ్ర నివేదిక అందించాలని కోరారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లాలో 116 మంది వైద్యులు, 52 మంది నర్సులు, 45 మంది పారామెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వైద్య సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 44 సబ్ సెంటర్లు, 14 పీహెచ్‌సీలు, 3 సీహెచ్‌సీల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు వైద్య ఆరోగ్య శాఖకు సమర్పించినట్లు చెప్పారు. గుండాలలో 5 పడకల డయాలసిస్ కేంద్రం మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఇటీవల మరణించిన అటవీ శాఖ సిబ్బంది బానోత్ నవీన్ బీటీ ఆఫీసర్ కు దిశా సమావేశం ఒక నిమిషం మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్, ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్ మూడ్ గణేష్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డిఓ విద్యా చందన, మునిసిపల్ చైర్ పర్స న్లు, దిశ కమిటీ సభ్యులు, సర్పంచ్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీలో స్థలదాతలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### గ్రామాభివృద్ధి కోసం త్యాగం చేసిన కుటుంబాన్ని ఆదుకోవాలి.

### సందిబంధం గ్రామస్థుల డిమాండ్

ఆళ్లపల్లి18 ఆగష్టు ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలలో ఆయా పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. మండల పరిధిలోని సందిబంధం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టుల భర్తీ చిలికి చిలికి గాలి వానల తయారయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. స్థల దాతలకు న్యాయం చేయాలని సదరు కుటుంబసభ్యులు , భర్తీ పారదర్శకంగా జరగాలని ఉద్యోగ ఆశావహులు పోటీపడుతుండడంతో ఈ చిన్న ఆయా పోస్టుకు పెద్ద గొడవలు అయ్యే పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ లో ఈ సంది బంధం గ్రామం కూడా ఉన్నది. అక్కడ అంగనవాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి 2008 లోనే ఆ గ్రామంలో స్థలం లేక పోవడం, స్థలాన్ని విరాళంగా ఇచ్చేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో అప్పుడున్న ప్రభుత్వం గ్రామ అభివృద్ధి కోసం స్థలం కేటాయించినటువంటి వారికి అదే అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్టు ఇస్తామనడంతో ఆ గ్రామంలో బొమ్మల కనకరాజు అనే రైతు తనకున్న పట్టా భూమి ఉన్న స్థలాన్ని విరాళంగా అందించాడు. అంగన్వాడి కేంద్రం నిర్మించేందుకు గుత్తేదారుగా బొమ్మల కనకరాజు వ్యవహరిం చారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ అంగన్వాడీ ఆయగా బొమ్మల కనకరాజు తల్లి బొమ్మల లక్ష్మి ఆయాగా పనిచేస్తూ నిష్పక్షపాతంగా సేవలు అందించి ఉద్యోగ పదవి విరమణ తీసుకోవడం జరిగింది. తాజాగా ఇప్పుడున్న ప్రభుత్వ నోటిఫికేషన్ లో అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులను విడుదల చేయడంతో ఆ గ్రామంలో చిలికి చిలికి గాలి వానలా పెద్ద గొడవలు అయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సంబంధించిన శాఖ గ్రామంలో గ్రామస్తులతో వివరాలు సేకరించి అక్కడున్న పరిస్థితులు ఆనాటి స్థితిగతులను తెలుసుకొని ఈ ఆయా పోస్టును ఆనాటి నుండి ఈనాటి వరకు స్థలం కేటాయించినటువంటి వారికే వారి కుటుంబానికే చెందాలని గ్రామస్తులుగా డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఆ రోజులలో అంగన్వాడీ కేంద్రం కోసం తనకు విలువైన స్థలాన్ని త్యాగం చేసిన బొమ్మల కనకరాజు కుటుంబానికి ఈ పోస్టులో ప్రాధాన్యత ఇవ్వాలని ఈనాటి వరకు కూడా అట్టి స్థలానికి సంబంధించిన పూర్తి హక్కులు పట్టాదారి పేరిట ఉన్నందున న్యాయబద్ధంగా వారి కుటుంబ సభ్యులకి అవకాశం కల్పించాలని సంబంధించిన ఆయా పోస్టును ఇతరులు ఎవరు దరఖాస్తు చేసినప్పటికీ ఆ అంగన్ వాడిలో పనిచేసే హక్కు స్థలదాత కుటుంబానికి దక్కాలని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు . గ్రామ అభివృద్ధికి సహకరించిన స్థలదాత కుటుంబాన్ని ఆదుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని సంబంధించిన శాఖ అధికారులు స్పందించి బొమ్మల కనకరాజు కుటుంబం సభ్యులకే ఈ ఉద్యోగాన్ని కేటాయించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి నుండి అందుకునే అవార్డు కు దూరమైన ఎంఈఓ

### పది నెలల్లో పదవీ విరమణ చేయనున్న దామోదర్ ప్రసాద్కు జపాన్ ఎక్స్పోజర్కు ఎంపిక విద్యాశాఖ అధికారు ఏది చేసిన విచిత్రమే

తల్లాడ ఆగస్టు 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చేతుల మీదగా ఆగస్టు 15 నాడు అవార్డు అందుకోవాల్సిన ఎంఈఓ దామోదర ప్రసాద్ పది నెలలు వ్యవధిలో పదవి విరమణ చేయనుండగా జపాన్ దేశంలో అక్కడి ప్రభుత్వం విద్యాశాఖ పై అమలు చేస్తున్న విధా నాలపై అధ్యయనం చేయడం కోసం తెలంగాణ వ్యాప్తంగా 40 మందిని ఎంపిక చేయగా అందులో దామోదర్ ప్రసాద్ ఉండగా 15 రోజుల ముందే సమాచారం ఇవ్వడం చూస్తే విద్యాశాఖ అధికారులు ఏది చేసినా విచిత్రంగానే ఉంటుందన దానికి ఎక్స్పోజర్ ఎంపిక చేసిన విధానమే లోపభూయిష్టంగా ఉందని విమర్శలు వస్తున్నాయి సాధారణంగా ఒక అధికారి స్వాతంత్ర గణతంత్ర వేడుకల్లో ఉత్తమ అధికారిగా ఎంపిక చేస్తే ఎగిరి గంతేసే పరిస్థితి ఉండగా పది సంవత్స రాల కు పైగా ఎంఈఓ గా విధులు నిర్వహిస్తున్న దామోదర్ ప్రసాద్ కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవాల్సి ఉండగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు ఎంఈఓ గా ప్రధానోపాధ్యాయుడుగా తల్లాడ మండల చుట్టుపక్కలే విధులు నిర్వహిస్తుండగా విద్యాశాఖ పై విషయం పరిజ్ఞానం ఉన్న ఎందుకో కొన్ని సందర్భాల్లో బహిర్గతం చేయడంలో మనకెందుకులే అనే పరిస్థితి లో ఉన్నారని పిస్తుంది ఏది ఏమైనా జపాన్ పర్యటనకు దామోదర్ ప్రసాద్ అక్కడి విషయపరిజ్ఞానాలపై అధ్యయనం చేసి ఖమ్మం జిల్లా లో విద్యాభివృద్ధికి అక్కడ అధ్యయనం చేసిన అంశాలను ఇక్కడ ఉపాధ్యాయులకు బోధించి ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్య బోధించడం కోసం దోహదపడాలని ఆశిద్దాం ఇదిలా ఉండగా ఎంఈఓ జపాన్ ఎక్స్పోజర్ పర్యటనకు ఎంపిక కాగా ఓ ఉపాధ్యాయ సంఘం నాయకు లు పండుగ చేసుకున్నట్లు తెలుస్తుంది ఎంఈఓ గా నాయకుల దృష్టిలో అందరి వాడిగా గుర్తింపు తెచ్చుకున్నారు ఖమ్మం జిల్లా నుండి ఒక్కరే ఎంపిక కావడం జిల్లా విద్యాశాఖ కు కూడా గుర్తింపు వచ్చినట్లు అవుతుంది ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవాల్సి ఉన్న ఎంఈఓ కు వారం రోజులపాటు ఆకాశమార్గంలో జపాన్ వెళ్లే యోగ రావడం హర్షించదగ్గ పరిణామంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు హర్షిస్తున్నారు



## మిలీనియం క్వార్టర్స్‌లో సమస్యల వలయం కుక్కలు, కోతుల బెడదతో భయం

### మురుగునీటితో దోమల స్వైరవిహారం

రుద్రంపూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త:



సింగరేణి గౌతంపూర్ కాలనీలోని మిలీనియం క్వార్టర్స్ లో కనీస సౌకర్యాలు కరువై కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధి కుక్కలు, కోతుల బెడదతో పాటు డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని, ఇళ్ల ముందు ఉంచిన వస్తువులను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. పార్క్ చేసిన ఆటోల సీట్లను సైతం చింపివేస్తున్నాయని పేర్కొన్నారు. కోతుల బెడద కూడా ఎక్కువగా ఉండటంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాల్సి వస్తోందన్నారు. ఇక డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పలు ప్రాంతాల్లో మురుగునీరు నిలిచిపోతూ దోమలకు ఆవాసంగా మారుతోందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కాలనీ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వాపోయారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ప్రజల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సింగరేణి అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు అద్భుతం

### తీజ్ పండుగ ఐక్యతకు, భక్తికి ప్రతీ గిరిజనుల ఆచారాలు కాపాడుకోవాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఆగస్టు 18 ప్రభాతవార్త



గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని, వాటిని భవిష్యత్ తరాలకు అందించేలా పరిరక్షి ంచుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లంబాడా గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే సాంప్రదాయ తీజ్ పండుగ వేడుకలు మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రకృతిని దైవంగా భావించి పూజించే గొప్ప జీవన విధానం లంబాడీల సొంతమని పేర్కొన్నారు. ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో గోధుమ మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకుని చేసే నృత్యాలు గిరిజన సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా తమ మూలాలను, ఆచార వ్యవహారాలను మర్చిపోకుండా ఐక్యతతో ఇలాంటి పండుగలను జరుపుకోవడం అభినందనీయమని చెప్పారు. గిరిజన సంస్కృతిని కాపాడుతూ, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాభిర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఆర్గనైజర్ వీరు, భూక్య శ్రీనివాస్, జర్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అన్నింటిని అమలు చేస్తాం..

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, వీరారెడ్డి



**తల్లాడ, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు కోత పెడతారని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అన్నిటిని అమలు చేస్తూ కొత్త పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి అన్నారు. మంగళవారం తల్లాడలో వారు విలేకరులతో మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తొలగిస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు కొత్త పథకాలను కూడా ప్రారంభిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో చేయని అభివృద్ధి ఈ ఐదేళ్లలో చేసి చూపించి చూపిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కనోద్దనీ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీయే మరలా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూకర ప్రసాదు, తాళ్ల జోసెఫ్ ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ యధావిధిగా కొనసాగించాలి

### తల్లాడలో బిఆర్ఎస్ నాయకులు నిరసన



**తల్లాడ, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తల్లాడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమలు చేసిన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను మరల పకడ్బందీగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ



పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కరుణాకర్ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిరిశాల దాసురావు, బి వెంకట్ లాల్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ ఆశయసాధనకు కృషి చేయాలి

**తల్లాడ ఆగస్టు 18: ప్రభాత వార్త**

బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడలో ర్యాలీ నిర్వహించారు. రింగ్ రోడ్డు సెంటర్లో పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షులు గుండ్ల నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గాల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదా యకమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మొక్కా తిరుపతి రావు, సమ్మె రామ కృష్ణ, గుండ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యం, రావుల గోపి గౌడ్, బొడ్డు నాగేశ్వరరావు, మొక్క కృష్ణార్జున్, మొక్క సత్యనారాయణ, టెంటు సురేష్, మొక్క కృష్ణ, రాము, మల్లయ్య, పెరిక అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

**వైరా టౌన్ ఆగస్టు 18 (ప్రభాతవార్త)**



అమెరికా పర్యటనకు బయలుదేరుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి హ్యాపీ జర్నీ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చర్చించారు. వైరా నియోజకవర్గంలో చేపట్టాల్సి న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సాగునీరు, విద్య, వైద్యం తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అమెరికా పర్యటనలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, నిధులు తీసుకువచ్చి తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, వైరా నియోజకవర్గ అభివృద్ధికి కూడా ప్రత్యేక సహకారం అందించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతం కావాలని, రాష్ట్రానికి మరిన్ని నిధులు మరియు పెట్టుబడులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పంచాయితీ వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించండి



**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18,19 తేదీలలో నిర్వహించనున్న నిరహార దీక్ష కార్యక్రమాల్లో భాగంగా కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్ కు మంగళవారం వర్కర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నరాటి నాగేశ్వరావు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వర్కర్లపై పెరుగుతున్న ఒత్తిడిలను తగ్గించాలని, వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయ లు ఇవ్వాలని, మరణించిన వారికి అంత్యక్రియల నిమిత్తం రూ.30,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్ల సంఘం నాయకులు మేకల మల్లికార్జున రావు, శీలపాక శేషయ్య, రాంబాబు , రాము, అనంత రాములు, గోపాల్, లక్ష్మయ్య తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

**వైరా టౌన్ ఆగస్టు 18 (ప్రభాతవార్త)**



బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం వైరా పట్టణంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహనికి తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బోర్రా రాజశేఖర్ గౌడ్ పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ బహుజనలకు రాజ్యాధికారం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన త్యాగాలు ఉద్యమాలు దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతాయని. సామాజిక వర్గాలకు చెందిన మనం కుల మత తేడాలు లేకుండా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సూచించిన బహుజన రాజ్యాధికారం కోసం అందరూ ఒక్కటై ఉద్యమించాలని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వైరా పట్టణ పరిసర గౌడ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు. తదుపరి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుటుంబ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోతే పతనం తప్పదు

**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోతే పతనం తప్పదని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు స్థానిక విలేకరులతో మల్లెబోయిన ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాల తీరుతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువత ఆగ్రహాన్ని ప్రభుత్వాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన తెలిపారు. ఈనెల 21న చింతకాని మండలం లోని కోదుమూరు గ్రామంలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగునున్న జిల్లా 25వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి పాలపాటి అశోక్, కోశాధికారి బాలిన కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు శ్రీనివాస్, పాలపాటి నవీన్, కొమ్ము అఖిల్ పాల్గొన్నారు.

## నీటి లభ్యత, సాగునీటి అవసరాలపై సమీక్ష



**వైరా టౌన్ ఆగస్టు 18 (ప్రభాతవార్త)**

ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం కారణంగా తగ్గుతున్న వర్షపాతం నేపథ్యంలో రాష్ట్రంలో నీటి లభ్యత, సాగునీటి అవసరాలు, భవిష్యత్ నీటి కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. గోదావరి, కృష్ణా నదీ జలాలను సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలి, అందుబాటులో ఉన్న నీటి వనరులను రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలపై మంత్రి , ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ,నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించారు. వైరా నియోజకవర్గానికి సంబంధించిన నీటిపారుదల సమస్యలు, సాగునీటి అవసరాలు ,భవిష్యత్ అవసరాలను ఎమ్మెల్యే వ రాందాస్ నాయక్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

ఎస్సీ బీ నగర్ రామవరం బ్రిడ్జి వద్ద మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏ. శివాజీ అనే వ్యక్తికి తలకు బలమైన గాయాలయ్యాయి.



సమాచారం అందుకున్న లక్ష్మీదేవిపల్లి 108 సిబ్బంది ఈఎంటీ కైలాష్, పైలట్ సమ్మన్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడికి 108 అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అందిస్తూ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




# ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

## ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షార్హులు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హావీలా

**భద్రాచలం క్రైమ్, ఆగస్టు 18(ప్రభాతవార్త):**




విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉంటూ చదువుపైనే దృష్టి సారించాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హావీలా సూచించారు. యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ర్యాగింగ్ వల్ల ఇతర విద్యార్థుల చదువుకు ఆటంకం కలగడంతో పాటు వారి భవిష్యత్ దెబ్బతింటుందని తెలిపారు. కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ, సెల్ అందుబాటులో ఉన్నాయని, ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే ఫిర్యాదు చేయవచ్చన్నారు. సీనియర్లు జూనియర్లతో ప్రేమానురాగాలతో మెలుగుతూ కలిసి చదువుకోవాలని సూచించారు.

### ర్యాగింగ్ చేయొద్దు.. సమస్యలు తెచ్చుకోవద్దు

ఎస్ఐ స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు చదువులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇతరులను ర్యాగింగ్ చేయడం, అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడం ద్వారా పోలీస్ స్టేషన్ వరకు పరిస్థితులను తీసుకురావద్దని సూచించారు. విద్యార్థినులు భయపడకుండా కళాశాలలోని ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సూచనలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు, డాక్టర్ రాగసుమ, డాక్టర్ నాగసమీరా, సుధాకర్, రమేష్, పూర్ణిమతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్‌తో శ్వాస పీల్చాలి ఎఫ్ఎల్ఎన్‌తో శ్వాస వదలాలి

## ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు

**భద్రాచలం, ఆగస్టు 18(ప్రభాతవార్త):**



ప్రాథమిక స్థాయిలో విద్యార్థి కేంద్రంగా బోధన సాగించాలని, ఎఫ్ఎల్ఎన్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని భద్రాచలం ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల రిసోర్స్ కేంద్రంలో ఎంఈఓ అధ్యక్షతన ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, కేజీబీవీ, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందిస్తూ గుణాత్మక విద్య అందించే విధానాలపై ప్రధానోపాధ్యాయులకు సుమారు రెండు గంటల పాటు శిక్షణ ఇచ్చారు. బుధ, గురువారాల్లో కాంప్లెక్స్ స్థాయిలో జరిగే సమావేశాల్లో తీసుకోవాల్సిన అంశాలు, పాటించాల్సిన విధానాలు, బోధనలో అనుసరించాల్సిన అంశాలపై కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లకు సూచనలు చేశారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదును సాధించిన ప్రధానోపాధ్యాయులు జాన్సన్ (గవర్నమెంట్ హైస్కూల్), టీ. రమా (జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల), రాజా శ్రీనివాస్ (మండల ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ), పాపయ్య (ప్రాథమిక పాఠశాల, తాతగుడి సెంటర్)లను ఘనంగా సన్మానించారు. సీఆర్‌పీలు గోపి, ఆర్‌కే, సీసీ బేబీ, ఐఈఆర్‌పీ ఎస్. పద్మ, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్స్.. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## సర్టిఫికెట్లు నిలిపివేసే కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

## భద్రాచలం సబ్ కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహా ధర్నా

**భద్రాచలం, ప్రభాతవార్త:**




రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం భద్రాచలం సబ్ కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 10,814 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోందన్నారు. పెండింగ్ ఫీజుల పేరుతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, మెమోలు, ఇతర విద్యా పత్రాలను నిలిపివేసి వేధిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులని, వాటిని విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదన్నారు. సర్టిఫికెట్లను నిలిపివేసే కళాశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ నిధుల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలయ్యేలా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏఓ భగవాన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాదాసు అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు కేసుపాక సందీప్, ముదిగొండ ప్రశాంత్, నాయకులు సాయికిరణ్, నూప రవికుమార్, సెనగవరపు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇబ్బందులు తొలగించేందుకు సర్పంచ్ చొరవ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఏజీహెచ్ఎస్ ఆశ్రమ బాలికల పాఠశాలలో పాడైపోయిన బోరింగ్‌ను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు చొరవతో మరమ్మతులు చేయించారు.. ఈ విషయాన్ని పాఠశాల వార్డెన్ టీ. పద్మావతి, హెచ్ఎం ఫిర్యాదు ద్వారా సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ మందా నాగరాజు వెంటనే స్పందించి, స్వయంగా పాఠశాలకు వెళ్లి బోరింగ్ మరమ్మతు పనులను దగ్గరుండి పర్యవేక్షి ంచారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓటర్ ముసాయిదా 2026 జాబితా విడుదల

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 18)**



దుమ్ముగూడెం మండల కేంద్రంలో దుమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పరిపాలన అధికారి ఆధ్వర్యం లో గత నెల జరిగిన ( స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) సర్వే లో జరిగిన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా మంగళవారం ముసాయిదా / 2026 ఓటర్ లిస్ట్ గ్రామస్థుల సమక్షంలో అందచేశారు ఈ ఓటర్ లిస్ట్ ప్రతి ఓటర్ తమ తమ ఎపిక్ నెంబర్ లిస్ట్ లో ఉన్నది లేనిది చెక్ చేసుకొని త్వరగా ఫారం 6 అప్లికేషన్ పూర్తి స్థాయి లో నింపి దానికి తమ ఆధార్ కార్డు పదవతరగతి మెమో ఫోటో తల్లిదండ్రుల ఓటర్ ఐడీ జిరాక్స్ కాపీలు పిన్ చేసి తమ దగ్గరలో ఉన్న బి ఎల్ ఓ లకు అందజేయాలని వారు తెలిపారు అలాగే దుమ్ముగూడెం లో గతం లో బూత్ నంబర్ల 107, 108 గా ఉండేవి ప్రస్తుతం 2026 ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 112 బూత్ లో పురుషులు 309, స్త్రీలు 313, మొత్తం 622, 113 బూత్ లో పురుషులు 236, స్త్రీలు 285, మొత్తం 521, గా నమోదు అయినవి కొత్త బూత్ లు గా మార్పు జరిగిందని ప్రతి ఓటర్ అవగాహన చేసుకోవాలని వారు దుమ్ముగూడెం గ్రామపంచాయతీ ఓటర్లకు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బైరెడ్డి సతీష్ సెక్రటరీ నరేశ్ జి పి ఓ రోశయ్య గ్రామస్థులు యలమంచి శ్రీనుబాబు కెల్లా శేఖర్ షేక్ హుస్సేన్ అహ్మద్ లంక ప్రసాద్ కరుకు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# సాధన చేస్తే ఏదైనా సాధ్యమే పట్టుదలతో కృషి చేయండి

## సిఐ ఏ. రాజువర్మ

**చర్ల, ఆగస్టు 18, ( ప్రభాతవార్త )**



పట్టుదలతో సాధన చేస్తే ఏదైన సాదించవచ్చని గ్రామీన క్రీడాకారుల్లో అపారమైన క్రీడా నైపుణ్యం దాగిఉందని నైపుణ్యానికి మరింత మెరుగులు దిద్దాలని అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చర్లలోనివపోలీస్ గ్రౌండ్ లో జరిగిన జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలను సీఐ ఏ. రాజు వర్మ ఒలంపిక్ జెండా ఊపి పరుగు పందాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి చర్ల మారుమూల ప్రదేశానికి సుమారు 300 మంది క్రీడాకారులు రావటం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. చర్ల అంటేనే మావోయిస్టుల హడావుడి అనే నానుడి ఉండేది ఇప్పుడు అటువంటిది లేదన్నారు. జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల దూరం వున్న ఈ ప్రాంతం అంటే ఇప్పటికీ తెలియని వారు ఉన్నారు. ఇక్కడకు వచ్చిన క్రీడాకారుల్లో ఎంతో మంది టాలెంట్ ఉన్న వారు ఉన్నారని వారు రాష్ట్ర స్థాయి జూనియర్ అథెటిక్స్ ఛాంపియన్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి అత్యధిక పథకాలు

ా ౧ ల ు ఎ ొ ం ద ా ల ని

ఆకాంక్షి ంచారు. అనంతరం ఎస్.ఐ నర్సి రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రీడలపై మక్కువ పెంచుకుంటూ పోలీస్ ఆర్మీ వంటి మంచి ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే మహిధర్ మాట్లాడుతూ ఈ నిన్న జరిగిన ఎంపికలో 45 మందిని ఎంపికైయ్యారని ఈనెల 26న హన్మకొండలో జరిగేవరాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ అధికారి వెంకటనారాయణ పిడి ఈశ్వర్ పోటీల కన్వీనర్ వై. గిరి ప్రసాద్ అథ్లెటిక్స్ కోచ్ లు మల్లికార్జున్ జె. నాగరాజు ప్రసాద్ పోటీలను పర్యవేక్షి ంచారు.

# క్యాన్సర్ కేసుల నమోదు తప్పనిసరి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ**

**అధికారి డా. డి. రామారావు**

ఖమ్మం వైద్య విభాగం,ఆగస్టు 18 (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లాలో అన్ని ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ సంబంధించిన కేసులను తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు అన్నారు. మంగళవారం స్థానిక మమత జనరల్ హాస్పిటల్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లను జిల్లా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంబంధిత వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా క్యాన్సర్ కేసుల నమోదు, ఏఎఫ్‌పీ(అక్యూట్ ఫ్లాసిడ్ పెరాలసిస్) పర్యవేక్షణ, టీకాలతో నివారించగల వ్యాధుల (వ్యాక్సిన్ ప్రింటబుల్ డిసీజెస్) పర్యవేక్షణ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. డి. రామారావు మాట్లాడుతూ..క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ డిసీజ్ గా ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో క్యాన్సర్ కేసుల నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ ల్యాబొరేటరీలు, రక్త పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ కేంద్రాల్లో క్యాన్సర్ నిర్ధారణ అయిన ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన క్యాన్సర్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు....

**క్యాన్సర్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి...**

క్యాన్సర్ నిర్ధారణ అయిన వెంటనే రోగికి సంబంధించిన అవసరమైన వివరాలను



పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా జిల్లాలో క్యాన్సర్ వ్యాప్తి, వివిధ రకాల క్యాన్సర్ కేసుల సంఖ్య, వాటి తీవ్రత తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం ముందస్తు గుర్తింపు, చికిత్స, అవగాహన మరియు నివారణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని జిల్లా ఆరోగ్యశాఖ వీటిని అన్నింటిని సమన్వయం చేస్తుందని పేర్కొన్నారు....

**సంపూర్ణ వివరాల నమోదు:**

క్యాన్సర్ శరీరంలోని ఏ అవయవానికి సంబంధించినది, నిర్ధారణ జరిగిన తేదీ, అవసరమైన వైద్యపరమైన వివరాలు తదితర సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. సరైన సమాచారం అందుబాటులో ఉండటం వల్ల రోగులకు సకాలంలో తగిన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రజారోగ్య పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు...

**రోగుల వివరాలకు గోప్యత:**

పోర్టల్‌లో నమోదు చేసే రోగుల వ్యక్తిగత మరియు వైద్యపరమైన వివరాలను గోప్యంగా నిర్వహించాలని, సమాచార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు.

**ఏఎఫ్‌పీ పర్యవేక్షణ:**

అక్యూట్ ఫ్లాసిడ్ పెరాలసిస్ (ఏఎఫ్‌పీ) కేసులపై నిరంతరం నిఘా కొనసాగించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. పిల్లల్లో అకస్మాత్తుగా చేతులు, కాళ్లలో బలహీనత లేదా పక్షవాతం వంటి లక్షణాలు కనిపించిన సందర్భాల్లో అలాంటి కేసులను వెంటనే గుర్తించి, సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఏఎఫ్‌పీ కేసులపై సకాలంలో విచారణ, నమూనాల సేకరణ మరియు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు.

**టీకాలతో నివారించగల వ్యాధులపై నిఘా:**

టీకాలతో నివారించగల వ్యాధుల పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని డా. రామారావు సూచించారు. అనుమానిత కేసులను వెంటనే గుర్తించడం, సంబంధిత వివరాలను నమోదు చేయడం, అవసరమైన నమూనాలను సేకరించడం, టీకాల ద్వారా వ్యాధుల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలను సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణలో ఆసుపత్రులు, ప్రైవేట్ వైద్య సంస్థలు, డయాగ్నోస్టిక్ కేంద్రాలు మరియు ఆరోగ్యశాఖ మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా జిల్లాలో వ్యాధుల నియంత్రణ, ముందస్తు గుర్తింపు మరియు నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో మమత జనరల్ హాస్పిటల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, వైద్యులు, సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ నేడు ఖమ్మం రాక

**ఉమ్మడి ఖమ్మం జిల్లాల రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం**

ఖమ్మం ఆగస్టు 18, (ప్రభాత వార్త):



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రాజకీయ వ్యవహారాల (పి ఏ సి) కమిటీ సమావేశం నేడు జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల కో ఇంచార్జి సచిన్ సావంత్ హాజరుకానున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు 19 న జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లోఉదయం 10.00 గంటల నుండి 10.45 నిమిషాల వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం,11.00 గంటల నుండి 11.45 నిమిషాల వరకు ఖమ్మం జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం అనంతరం ఖమ్మం కార్పొరేషన్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా ఈ సమావేశాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి , శాసన సభ సభ్యులు పాల్గొంటారని కావున జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు ,కార్యకర్తలు, అభిమానులు అందరు విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని కోరారు.

# మంత్రి తుమ్మలపై ఆరోపణలు అర్థరహితం

**మచ్చలేని నాయకుడు మంత్రి తుమ్మల**

**రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ**

ఖమ్మం అర్బన్,ఆగస్ట్18(ప్రభాత వార్త )




అభివృద్ధి ప్రధాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన ఆరోపణలు అర్ధ రహితమని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాయకులు తెలిపారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎటువంటి మచ్చలేని నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై ఇటీవల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 42 ఏళ్ల రాజకీయ చరిత్రలో 22 ఏళ్ళు మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు పనిచేశారన్నారు. తాను ఏ నియోజక వర్గంలో ప్రాతినిధ్యం వహించినా ఉమ్మడి ఖమ్మంజిల్లా అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలువైపులా ఏ గ్రామానికి వెళ్లినా తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన ప్రధానంగా రహదారులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం,పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుదేనన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్న అపర భగీరథుడు మంత్రి తుమ్మల అన్నారు. ఖమ్మం అర్బన్ మండల పరిధిలో ఉన్న గిరిజన ప్రాంతమైన రఘునాథపాలెంను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేసిన ఘనత మంత్రి తుమ్మలదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.500 కోట్లతో మండలాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రధానంగా రహదారుల అభివృద్ధితో పాటు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారన్నారు. మండలంలో సాగునీటి ఇబ్బందులను గుర్తించి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సాగర్ నీటిని రఘునాథపాలెం చెరువులకు నింపి సస్యశ్యామలం చేశారన్నారు. బుగ్గవాగు ద్వారా సాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. స్వామి నారాయణ పాఠశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ వంటి పాఠశాలలను మండలంలో ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అటువంటి నాయకునిపై విమర్శలు చేయడం తగదన్నారు. రాజకీయాల్లో సద్ విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా చేసిన అభివృద్ధిని చూసి మాట్లాడాలని తెలిపారు. మరల రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేలోత్ దేవసింగ్, ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ తాతా రఘురాం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోతు కోటేశ్ నాయక్ , కొంటెముక్కుల నాగేశ్వరరావు, బానోతు లాల్ సింగ్ రామ్మూర్తి, కిలారు వెంకటరమణ, వెంకటనారాయణ మండలంలోని సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల రక్తదానం మిన్న

**కరీంనగర్ జోన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్**

ఖమ్మం అర్బన్,ఆగస్టు18 (ప్రభాత వార్త)



అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ అన్నారు.మంగళవారం ఖమ్మం కొత్త బస్సు స్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కొత్త బస్టాండ్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరి నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో సుమారు 20 మంది రక్త దానం చేసారు. ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు (బుధవారం ) దిశ సమావేశం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**

కలెక్టరేట్ (ప్రభాతవార్త) ఆగస్టు 18.

నేడు (బుధవారం) మధ్యాహ్నం 2.00 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు..




# కార్మికుల భోజనంపై ఫిర్యాదులు

## పవన్ సాయి ఎంటర్‌ప్రైజెస్ మెస్‌లో తనిఖీలు

రుద్రంపూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: కార్మికులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై ఫిర్యాదులు రావడంతో మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా వి కే సి ఎం ఓపెన్ కాస్ట్ గని ఆవరణలో పవన్ సాయి ఎంటర్‌ప్రైజెస్ మెస్‌లో ఆహార భద్రతాధికారులు తనిఖీలు నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకుల ఫిర్యాదు మేరకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శరత్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. మెస్‌లో తయారు చేస్తున్న ఆహారం, వంటశాల పరిసరాలను పరిశీలించిన అధికారులు పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించారు. భోజనం తయారీలో వినియోగిస్తున్న వివిధ రకాల ముడి సరుకులను కూడా పరీక్షల నిమిత్తం సేకరించినట్లు తెలిసింది. మెస్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.



**గతంలోనూ పురుగులపై ఆందోళనలు.. చర్యలు ఎక్కడ ?**

పవన్ సాయి ఎంటర్‌ప్రైజెస్ మెస్‌లో గతంలోనూ భోజనంలో పురుగులు కనిపిస్తున్నాయని, అపరిశుభ్రమైన ఆహారం అందిస్తున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేసినట్లు కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అప్పట్లోనే ఫిర్యాదులు వచ్చినప్పటికీ తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో సేకరించిన ఆహార నమూనాల పరీక్షల ఫలితాలు, అధికారుల తదుపరి చర్యలపై కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఇదే మెస్ లో వంట చెరకు గా అడవిలోని కలపను వాడుతున్నారని అటవీ అధికారులు, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్స్ వాడుతున్నారని రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించగా సదరి యాజమాన్యం వారిని మేనేజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇప్పుడు కూడా సదరు యాజమాన్యం అధికారులను మేనేజ్ చేసి తమ తప్పులు బయటికి రాకుండా చూసుకుంటుందా అనే అనుమానాలను కార్మిక సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇటువంటి వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని, కార్మికుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం కావడంతో మెస్ నిర్వహణపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

## రైతుల పంట పొలాల్లో పంటకుంటల నిర్మాణాలు

### భూగర్భ జలాల పెంపే లక్ష్యం : ఎంపీడీవో భారతి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 18 ప్రభాతవార్త:



ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతుల పంట పొలాల్లో భూగర్భ జలాలను పెంచేందుకు పంటకుంటల నిర్మాణాలను వి.బి.జి.రామ్ జీ కార్యక్రమం ద్వారా ముమ్మరంగా చేపడుతున్నట్లు సుజాతనగర్ ఎంపీడీవో భారతి తెలిపారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంటకుంటల నిర్మాణానికి సంబంధించి లక్ష్యాలను నిర్దేశించినట్లు చెప్పారు. పంచాయతీల పరిధిలోని రైతుల పంట క్షేత్రాలకు వెళ్లి, పంటకుంటల నిర్మాణం చేపట్టే విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను సిబ్బంది రైతులకు వివరిస్తున్నారని పేర్కొన్నారు. పంటకుంటల ద్వారా వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. 'ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత.. ప్రతి చేనుకు ఒక పంటకుంట.. ప్రతి ఊరికి ఒక నీటి కుంట' అనే నినాదంతో ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు రైతులు పంటకుంటల నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటకుంటల నిర్మాణాలపై ఆసక్తి ఉన్న రైతులు తమ సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు సుజాతనగర్ ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీడీవో భారతి సూచించారు. అర్హత, స్థల పరిశీలన అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంటకుంటల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఐడీఓసీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 18 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గౌడ కులవృత్తిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థాయి వరకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగాల రాజయ్య గౌడ్, కె. రాజయ్య గౌడ్, బండి రాజుగౌడ్, శివరాజ్ గౌడ్, కమ్మగాని శంకర్ గౌడ్, పాసిని వెంకన్నగౌడ్, బి. రవి గౌడ్, జయమ్మ గౌడ్, కొదుమూరి సత్యనారాయణ, గమలాపురం సత్యనారాయణతో పాటు పలువురు బీసీ నాయకులు, ఐడీఓసీ జిల్లా అధికారులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కన్వీనర్ పి. విజయలక్ష్మి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## స్పందన కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రఘురాంరెడ్డి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 18 ప్రభాతవార్త:




స్పందన (ఫైల్ ఫోటో)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ సంబంధించిన ఏ పవర్ హౌస్ బస్తీ లో నివసిస్తున్న బాసని స్పందన (32) గుండెపోటుతో ఈనెల 11న మరణించడం జరిగింది. స్పందన మృతి చెందిన విషయం స్థానిక కార్పొరేటర్ కేకే శ్రీను ద్వారా తెలుసుకున్న ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పందన ఇంటికి చేరుకొని తల్లిదండ్రులను ఓదార్చుతూ స్పందన చిన్న వయసులో హార్ట్ ఎటాక్ తో మృతి చెందటం బాధాకరమని ఆమె లేని లోటు తల్లిదండ్రులకు తీరని బాధ మిగిల్చిందని వ్యాఖ్యానించారు. స్పందన ఎలా మృతి చెందింది అనేది తల్లిదండ్రులను అడిగి తెలుసుకుని వారు ఎటువంటి అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ తామందరం అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, ఊకంటి గోపాలరావు మరియు జిల్లాకు నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి,రజాక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా : కొల్లి కల్పనా చౌదరి

సుజాతనగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: సుజాతనగర్ మండలం స్టేషన్ బేతంపుడిలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక ఆదర్శ పాఠశాల మౌలిక సదుపాయాల కోసం హామీ ఇచ్చిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి తమ ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవలు అమూల్యమైనవని స్థానిక సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్ అన్నారు. కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి పుట్టినరోజు సందర్భంగా మోడల్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ స్టేషనరీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా తమ ఫౌండేషన్ ద్వారా అండగ నిలవడమే కాక, పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు కల్పనా చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కల్పనా చౌదరి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించి ఇటు గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ వహించి చదువులో రాణించేలా ప్రోత్సహించాలన్నారు.



# మంత్రికి స్వాగతం పలికిన నాయకులు

రుద్రంపూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: భద్రాది కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ను సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపునుండి మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రికి మెమోరాండం అందజేయడం జరిగినది. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్లో సీఎం నారా చంద్రబాబునాయుడు గవర్నమెంట్



ఉద్యోగులకు వయోపరిమితి 61 సంవత్సరాలు నుండి 62 కు పెంచడం జరిగింది, అదే విధంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ పాలన లో తెలంగాణలో కూడా 61 నుంచి 62 సంవత్సరంల వయోపరిమితి పెంచాలని కోరడం జరిగినది. మంత్రిని కలిసిన వారిలో జనరల్ సెక్రెటరీ సింగరేణి కాలరీసు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అంతోటి నాగేశ్వరరావు, బందెల విజేందర్, చెరెపెల్లి నాగరాజు, బ్రాంచ్ కమిటీ సభ్యులు మొగిలిపాక రవి, కొత్తగూడెం ఏరియా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రహదారులు వంతెన నిర్మాణానికి రూ॥ కోట్లు మంజూరు

**మధిర ఆగస్టు 18 ప్రభాతవార్త**

మధిర మండల పరిధిలోని రెండు రహదారులు ఒక వంతెన నిర్మాణానికి రూ 11 కోట్లు నిధులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం నుండి జిలుగుమడు వరకు. శివాలయం మీదుగా రహదారి నిర్మాణానికి రూ.4.50 కోట్లు, జిలుగు మాడు ఎన్టీఆర్ విగ్రహం నుండి నక్కలగరుబు గ్రామం వరకు 2.50 కిలోమీటర్ల రహదారికి మరో రూ.4..50 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. అలాగే వంగవీడు నక్కల గరుబు గ్రామాల మధ్య ఉన్న రహదారి మధ్యలో ఉన్న బాల వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి రూ.2 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. మధిర మండలంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిధుల కేటాయింపులు భాగంగా ఈ అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం కృషితో మంజూరయ్యాయి. కృతజ్ఞతలు తెలిపిన నాయకులు ప్రజాప్రతినిధులుపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 11 కోట్ల నిధులను మంజూరు చేస్తూ మండలంలో అభివృద్ధి



పనులకు కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నాయకులు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. నిధులు మంజూరుకు సంబంధించి జీవో కాపీని విడుదల చేస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు నాయకులు మాట్లాడుతూ మండలంలో సుదీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న అనేక అంతర్గత రహదారులు వంతెనల నిర్మాణంపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టిసారించి నిధులు కేటాయించడం జరుగుతున్నది అన్నారు. మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి ద్వారా భావితరాలకు మధిర అభివృద్ధి కేంద్రంగా మారనున్నదని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత పట్టణ అధ్యక్షుడు తలుపులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు కర్నాటి రామారావు టూమటి నవీన్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ సంపసాల రామకృష్ణ కౌన్సిలర్లు ఎన్నం కోటేశ్వరరావు దోర్నాల శిరీష రవి బెజ్జం రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ముడ్వ వెంకయ్య బాబు స్వామినేని రామనాథం దోర్నాల నాగ మురళి తిరువేదులు రమేష్ దోర్నాల సంతోష్ చిన్న కృష్ణ తదితరులు పాల్గొని డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.




# అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై పరిశీలనలు

## రూ 62 కోట్ల పనులకు క్షేత్రస్థాయి పరిశీలన

**మధిర ఆగస్టు 18 ప్రభాతవార్త**

మధుర మున్సిపాలిటీ పరిధిలో వార్డులలో ముంపు ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి గతంలో మంజూరైన రూ 62కోట్ల నిధులకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలను మున్సిపల్ చైర్పర్సన్ కమిషనర్ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం పర్యవేక్షించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. కాగా ఈ నిధులకు సంబంధించి ప్రతిపాదించి పంపిన పనులలో పూర్తిస్థాయి ఆమోదం నిమిత్తం మరోమారు



క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని సమగ్ర నివేదికలను పంపాలని జాయింట్ డైరెక్టర్ కె . ఫాల్గుణ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గతంలో ప్రతిపాదించిన పలు వార్డులలో అంతర్గత రహదారి నిర్మాణానికి 17 కోట్లు సీసీ రోడ్లకు 40 కోట్లు డ్రైనేజీ కాలువలు ఆర్టీసీ కల్వర్టుల కోసం 5 కోట్లు ప్రతిపాదిత పనులకు సంబంధించి మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత కమిషనర్ ఇజ్రాయిల్ పాల్ అభివృద్ధి కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టర్ రామనాథం రమణ గుప్తా పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు తో కూడిన బృందం నాలుగో వార్డు పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలనలు చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే రూ 62 కోట్ల నిధులకు సంబంధించి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ పనులు పూర్తయితే మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రహదారుల సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామినేని రామనాథం కోట దేవిడ్ బోడకుడి గోపినాథ్ సూర్యదేవర కోటేశ్వరరావు టిడిపి నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు చావ శివాజీ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం సీజ్ బియ్యం

**వైరా ఆగస్టు 18 (ప్రభాతవార్త)**

సివిల్ సప్లయ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వైరా ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది బృందంగా ఏర్పడి పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టగా, అష్ణగుర్తి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టుబడింది. అధికారుల వివరాల ప్రకారం.అష్ణగుర్తి గ్రామానికి చెందిన బియ్యం వ్యాపారి బలగాని నరసింహారావు, ఓ పాడుబడిన ఇంట్లో తెల్లటి ప్లాస్టిక్ సంచుల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు తనిఖీల్లో గుర్తించారు. మొత్తం 19 సంచుల్లో సుమారు 9.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో బియ్యాన్ని సీజ్ చేసి, తదుపరి భద్రతా చర్యల నిమిత్తం సంబంధిత రేషన్ డీలర్‌కు అప్పగించారు. బలగాని నరసింహారావుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కొణిజర్లలో నూ విస్తృత తనిఖీలు ఇదే సమయంలో ఎన్ ఫోర్స్‌మెంట్ బృందం కొణిజర్ల మండలంలోని పలు రేషన్ షాపులను కూడా ఆకస్మికంగా తనిఖీ చేసింది. ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో డీలర్లు లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం బియ్యం అందిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు. రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా అధికారులు రికార్డులు, నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించినట్లు తెలిసింది. లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు బియ్యం అందుతున్నదీ లేనిదీ తనిఖీల ద్వారా నిర్ధారిస్తున్నారు. ప్రతిరోజూ ఆకస్మిక తనిఖీలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లయ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ప్రతిరోజూ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జిల్లాలోని వివిధ మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ నిల్వ, తరలింపు, విక్రయాలు వంటి వాటిపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమాలకు గురికాకుండా నిరంతర తనిఖీలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

**ములకలపల్లి ఆగస్టు 18 , ప్రభాతవార్త :**

ఒడ్డుగూడెం గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువతి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం చింతగుప్ప గ్రామానికి చెందిన ఇరకం శిరీషకు, ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన పాయం నితిన్ తో ప్రేమ వివాహం జరిగింది. కొంతకాలంగా దంపతుల మధ్య మనస్పర్థలు కొనసాగుతున్నట్లు సమాచారం. శిరీష కుటుంబ సభ్యులు భద్రాచలం పోలీసులను ఆశ్రయించగా,దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. అనంతరం వారం రోజుల క్రితం శిరీషను భర్త నితిన్‌తో కలిసి ఒడ్డుగూడెంలోని ఇంటికి పంపించినట్లు తెలిపారు. మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శిరీష ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు



సమాచారం అందించారు. ఘటనపై స్థానిక ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సర్దార్ పాపన్న గౌడ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు**



**..తల్లాడ, ఆగస్టు 18 (మనం ప్రభాతవార్త):**

బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్డు సెంటర్లో పాపన్న గౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గౌడ సంఘం మండల అధ్యక్షులు గుండ్ల నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గాల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు మొక్కా తిరుపతిరావు, సమ్మె రామకృష్ణ, గుండ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యం, రావుల గోపి గౌడ్, బొడ్డు నాగేశ్వరరావు, మొక్క కృష్ణార్జున్, మొక్క సత్యనారాయణ, టెంటు సురేష్, మొక్క కృష్ణ, రాము, మల్లయ్య, పెరిక అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

## పదిమందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 18)**

దుమ్ముగూడెం మండల పరిధిలోని కాటాయిగూడెం గ్రామ శివారులో ఉన్న అంజుపాక డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద పేకాట స్థావరంపై దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం దాడి చేసి కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు అంజుపాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి దాడి చేశారు అక్కడ పేకాట ఆడుతున్న పదిమందిని కొంత నగదును ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు దీనిపై దుమ్ముగూడెం ఎస్ఐ శ్యాంప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 18 ప్రభాతవార్త:**

ఎస్సీబీ నగర్ రామవరం బ్రిడ్జి వద్ద మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏ. శివాజీ అనే వ్యక్తికి తలకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న లక్ష్మీదేవిపల్లి 108 సిబ్బంది ఈఎంటీ కైలాష్, పైలట్ సమ్మన్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడికి 108 అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అందిస్తూ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అర్ధరాత్రి.....ఆకస్మికంగా ఎమ్మెల్యే పాయం పర్యటన

మారెళ్ళపాడు ప్రాజెక్టు పనులను పరిశీలించిన పాయం.
ఇక్కడే ఉంటా,పనులు జరగాల్సిందేనని ఆదేశాలు
.రైతులకు నీరందించడమే లక్ష్యం.
శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 18;**



మారెళ్ళపాడు పనుల పురోగతిని పరిశీలించేందుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం అర్ధరాత్రి సైతం ఆకస్మికంగా పనుల పురోగతిని పరిశీలించారు. వీలైనంత త్వరగా తుమ్మల చెరువుకు గోదావరి నీళ్లు తరలించేందుకు పనులు వేగవంతం చేయాలని,రాత్రిపగలు తేడా లేకుండా రెండు షిఫ్టుల్లో పనులు నిర్విరామంగా నిర్వహించాలని,నాలుగైదు రోజుల్లో పెండింగ్ పనులన్నీ పూర్తిచేయాలని, ఆలస్యాన్ని,అలసత్వాన్నిఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని,అవసరమైతే పనులు పూర్తయ్యేవరకు పగలూ రాత్రి తేడా లేకుండా ఇక్కడే మకాం వేసుకొని ఉంటానని,నెలాఖరులోగా ప్రారంభోత్సవంచేయాలని రైతులకు నీరందించి తీరాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం సహకరించండి..

**. అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు18;**



అశ్వాపురం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ పునః ప్రతిష్ఠాపనకు సహకరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కోతిలోని సుదర్శన్ కు రాష్ట్ర మాదిగ జేఏసీ ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో అన్నీ పార్టీల సహకారంతో ఏప్రిల్ 14 న ఏర్పాటు చేయడం చేశామన్నారు. అనంతరం నెల రోజుల వ్యవదిలో అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్లు, భవనాల శాఖ అధికారులు అర్ధరాత్రి జేసీబీ సహాయంతో విగ్రహాన్ని తీసుకోని అగౌరపరస్తూ ,ఇష్టం వచ్చినట్లు కార్యాలయంలో పెట్టరన్నారు.అనంతరం మండలంలో ఉన్న దళిత సంఘాల నాయకులు వివిధ రకాల కార్యక్రమాల ద్వారా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.అనేకసార్లు మంత్రులకు, జిల్లా కలెక్టర్ లకు,అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజే యడం జరిగింది... కానీ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని, మంగళవారం అమ్మగారిపల్లి సీతమ్మ సాగర్ బ్యారేజ్ సందర్శనకు విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కార్యవర్గ దర్శి నాయుకులు, పోతినేని సుదర్శన్ కు పార్టీ నాయుకులకు వినతిపత్రం అందజేశారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి,అధికారులతో మాట్లాడి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గద్దల గౌతమ్,భాను తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్ మృతి పట్ల నాయకుల సంతాపం

**కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

గోవింద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త లావుడ్యా రవికుమార్ మృతి చెందటం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకా యల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పత్తే మహమ్మద్, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, గోవింద్రాల ఉపసర్పంచ్ ఆలోత్ తారా శివ,మూడు మంగీలాల్,లావుడ్యా వినోద్,హట్కర్ బద్రు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.సిఐ



**.పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు18:**

యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని, సత్ప్రవర్తనతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఏడుళ్ల బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు పినపాక,కరకగూడెం మండలాల యువతకు సూచించారు. ఏడుళ్ల బయ్యారం పోలీసులు మంగళవారం నిర్వహించిన డ్రగ్ టెస్టులో ఓ యువకుడికి పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో, న్యాయస్థానం నుంచి ఉత్తర్వులు తీసుకుని అతడిని భద్రాచలం డీఅడిక్షన్ సెంటర్‌కు తరలించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత నిషేధిత గంజాయి, ఇతర మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు హితవు పలికారు.డ్రగ్స్ కారణంగా వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబ సభ్యులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య,ఉపాధి, సమాజ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## భూ నిర్వాసితులకు అనిల్ మూడు ఎకరాల భూమిని హామీ



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 18;**

మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్వాయిపాడు బంజర బంజర భూ నిర్వాహితులు తమకు నష్టపరిహారం అందించలేదని,అధికారులు తహసిల్దార్ ఎంత చెప్పినా వినకుండా పైపులైన్ పనులకు అడ్డం పడడంతో, విషయం తెలుసుకున్న అశ్వాపురం మాజీ ఎంపీపీ వుసా అనిల్ కుమార్,ఆయకట్టు రైతులు కమటం వెంకటేశ్వరరావు కందిమల్ల రామిరెడ్డి,కొల్లు ఉప్పల్ రెడ్డి,పూజల రవి తదిత రులు ఆ ప్రాంతానికి వెళ్లి భూనిర్వసులతో మాట్లాడి త్వరలోనే నష్టపరిహారం మీకు అందిస్తామని తెలియజేశారు. అయినా కానీ ఆందోళన విరమించని నిర్వాసితులకు మాజీ ఎంపీపీ ఉస అనిల్ తనకు నెల్లిపాక రెవిన్యూ లో ఉన్నటువంటి మూడెకరాల భూమిని హామీగా వారికి బాండ్ పేపర్ పై రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్,బొబ్బల నాగేష్, పోడియం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సంఘం శరణం గచ్ఛామి నాటి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ విలువలు మరియు సామాజిక సమానత్వాన్ని ప్రతిబింబిస్తూ ఈ ప్రదర్శన సాగింది.

ఈ కార్యక్రమానికి మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, సామాజిక పోరాటం మరియు రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్రను కళాకారులు భావోద్వేగభరితంగా ఆవిష్కరించారని ప్రశంసించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కళారూపాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస చారి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సీఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి. మధన్ నాయక్, సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎమ్ ఆర్. కళ్యాణి, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కస్తూరిబా బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మిక తనిఖీ చేశారు పాఠశాల విద్యార్థులతో వారికి అందుతున్న భోజనాన్ని అడిగి తెలుసుకుని స్వయంగా పరిశీలించారు నాణ్యత రుచి మెనూ అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు అందుతున్న వసతులు విద్య బోధన పాఠశాల పరిశుభ్రత చైతరాంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో ఆత్మీయంగ కలిసి వారి అడిగి తెలుసుకున్నారు విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు లో వెలుగులు నిండుకు నిండుతాయని అవగాహన కల్పించారు కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అధికారులకు ఔషధ మొక్కలతో అభినందన

**ఇల్లందు, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఇల్లందు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను గాయత్రి పరివార్‌కు చెందిన సంఘసంస్కర్త, సామాజిక–పర్యావరణ వేత్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ఔషధ మొక్కలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఖాసీం షా, ఎంపీడీవో ధన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ సందీప్లకు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ఔషధ మొక్కలను అందించారు. ప్రజల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులను ఆయన అభినందించారు.



# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

**పేటలో ఘనంగా**

**పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ**

**పాల్గొన్న సినీ నటుడు సుమన్**

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

అణగారిన వర్గాల కోసం నిలబడి ప్రజల గౌరవం కోసం ధైర్యంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్‌లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జారె, సినీ హీరో సుమన్ గౌడ్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం గొంతెత్తిన గొప్ప నాయకుడని అన్నారు. అప్పటి



పరిస్థితుల్లో పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసి వాటికి వ్యతిరేకంగా నిలబడిన ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఆయన పేరు కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని ప్రజల కోసం పోరాడిన ప్రతి మహనీయుడి చరిత్రను మన పిల్లలకు తెలియజేయాల్సి న అవసరం ఉందన్నారు. ప్రస్తుత యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి మార్పు కోసం పనిచేయాలని పిలుపు నిచ్చారు. అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రానికి వచ్చే ప్రజలకు ముఖ్యంగా యువతకు ఈ విగ్రహం పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ ఆయన చరిత్రను తెలుసుకునే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను పోరాట స్ఫూర్తిని గుర్తుంచుకునేలా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : సినీ హీరో సుమన్

**దమ్ముపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



సామాన్యుడిగా పుట్టి ప్రజా పోరాట యోధుడిగా చరిత్రలో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సినీ హీరో సుమన్ అన్నారు. మండల పరిధిలోని మందలపల్లిలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెండి తెర అందాల నటుడు, ప్రముఖ హీరో సుమన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో సుమన్ పాపన్న గౌడ్ జెండా ఆవిష్కరణ అనంతరం గౌడ సంఘం నాయకులతో కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సామాన్య కల్లుగీత(గౌడ ) కుటుంబంలో జన్మించి, నాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసమాన యోధుడని కొనియాడారు. ఆనాటి మొగల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమీందారులు, జాగీర్దారులు, భూస్వాముల దోపిడిని, దౌర్జన్యాలను ఎదిరించేందుకు ఒక్కడితో ప్రారంభమైన ఆయన పోరాటం క్రమంలో పీడిత ప్రజలందరినీ ఏకం చేసిందన్నారు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలాన్ని రాజధానిగా చేసుకుని పాలన సాగించిన తొలి ప్రజా నాయకుడిగా సర్వాయి పాపన్న చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. సర్వాయి పాపన్న గౌడ్ త్యాగం, ధైర్యం, స్వాభిమానం నేటి తరానికి స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో పోలగాని గవరయ్య ,యార్లగడ్డ బాబు , యార్లగడ్డ ఈశ్వరరావు ,లక్ష్మి ్మ నర్సు గౌడ్ ,కాసగాని చెన్నారావు , కందుల సుబ్బారావు, పానుగంటి రాంబాబు, వీరంకి సత్తిబాబు, సూరిబాబు, యార్లగడ్డ ఏసు, చెన్నారావు, బంధం చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం చేయండి

**దమ్ముపేట రూరల్ ఆగస్టు 18 ప్రభాతవార్త :**

నేడు తుడుం దెబ్బ రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ ను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు బందరు సూర్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ళ రవి పిలుపునిచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలలో ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, 9 శాఖలలో జీవో 3 తో సహ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్నీ కలిపి ప్రత్యేక చట్టం చేయాలని, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 109 జీవో ప్రకారం 75!! వాటా ఇవ్వాలి అన్నారు. ఏజెన్సీ డిఎస్సి నిర్వహణ చేయాలని, ఐటిడిఎ ల ద్వారా ఏజెన్సీ ఉద్యోగ భర్తీ చేయాలని కోరారు. ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాలు, వ్యాపార సంఘాలు బందుకు మద్దతు ఇవ్వాలని ఆదివాసి సంఘ నాయకులు కోరారు. కార్యక్రమం ఆది వాసి సంఘ నాయకులు వాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్ముపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:**



మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్కారం గ్రామంలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఫోటో స్టూడియోను ప్రారంభించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లతో కలిసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అనేవి కేవలం వృత్తులు మాత్రమే కాదని, మన జీవితంలోని ముఖ్యమైన సంఘటనలను, జ్ఞాపకాలను చిత్రాల రూపంలో భద్రపరిచి భవిష్యత్ తరాలకు అందించే విశిష్ట రంగాలని అన్నారు. ఒక ఫోటో ఒక సంఘటనను కళ్లకు కట్టినట్లు చూపిస్తే, ఒక వీడియో ఆ సంఘటనను పూర్తిస్థాయిలో మన కళ్లముందు నిలుపుతుందని పేర్కొన్నారు. కాలం మారుతున్న కొద్దీ సాంకేతిక పరిజ్ఞానం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని తమ వృత్తిలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. మండలంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిగ్గం వెంకటేశ్వరరావు, సున్నం రుక్మిణీ, శ్రీరాముల ప్రసాద్, గుత్తా రాజా, బుద్దే కోటేశ్వరరావు, ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన విద్య

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో కూడిన మెరుగైన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నదని అట్టి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని మున్సిపాలిటీ 4వ వార్డ్ కౌన్సిలర్ కట్టా సింధుజ, పాఠశాల హెచఎం వలపర్ల బాబురావులు పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాదరక్ష (షూ) లను అందజేశారు. ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో కూడిన విద్యను పొందడం ద్వారా శారీరక మానసిక ఉల్లాసంతో కూడిన విద్యను పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ జి కావ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 18 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు కార్మికుల అకౌంట్లోనే జమ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజుల రిలే దీక్షలను ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించారు.ఈ సభలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేలు తమ సమ్మె టెంట్ల దగ్గరకు వచ్చి అనేక వాగ్దానాలు ఇచ్చారని కానీ ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదని అన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరూ పట్టించుకోలేదని గత్యంతరం లేని పరిస్థితులు రిలే దీక్షలు చేయవలసి వస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ జిల్లా అధ్యక్షులు వెంకటప్పయ్య, సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, చందా రామారావు, ముత్తారావు, రాఘవులు, భద్రం, విజయ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల రెండు రోజుల రిలే దీక్షలు

**దమ్ముపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజుల రిలే దీక్షలను ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పెరుగుతున్న



ధరలకు తగ్గట్లుగా గ్రామపంచాయతీ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచలేదని ఎన్నికల కంటే ముందు జరిగిన సమ్మె శిబిరాల వద్దకు ప్రస్తుత మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చిఅలవి గాని హామీలు ఇచ్చి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రెండో పీఆర్సి వర్తింపజేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 ను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్ష్మి ్మ, భవాని, మల్లేశ్వరి, యశోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.



ఏన్కూరు,ఆగస్టు 18, ప్రభాతవార్త

:తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగం గా..మండల కేంద్రమైన ఏనుకూరులో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఏన్కూరు మండల గ్రామపంచా యతీ వర్కర్స్ యూనియన్ ఉద్యోగులు..కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు.గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బూదూరి గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో



గ్రామపంచాయతీ ఉద్యోగులు..కార్మికులు పాల్గొన్నారు.అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ కి అందజేశారు. కార్యాలయం ఎదుట దీక్షలు ప్రారంభం : సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ..రెండు రోజులు సమ్మె లో భాగంగా..ఎంపీడీవో కార్యాల యం ఎదుట టెంటు ఏర్పాటు చేసుకుని గ్రామపంచాయతీ ఉద్యోగులు..కార్మికులు దీక్షలు ప్రారంభిం చారు.ప్రభుత్వ ము తమ డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు..కార్మికులు..ప్రధాన డిమాండ్లు ఇవే :ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డి మాండ్ చేశారు..పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్ సీ లో గుర్తించి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని కోరా రు..జీవో నంబర్ 51ను సవరించి మల్టీ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని..కారోబార్..బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హో దా కల్పించాలని విజ్ఞప్తి చేశారు..ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లోనే వేత నాలు జమ చేయాలని..వయస్సు పైబడిన.. అనారోగ్యానికి గురైన లేదా మరణించిన కార్మికుల స్థానంలో వారి కు టుంబ సభ్యులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు..ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చే యాలని.. అక్రమంగా సిబ్బందిని తొలగించే సర్పంచులపై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కోరారు..కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి :మరణించిన పంచాయతీ కార్మికుల దహన సంస్కారాలకు కనీసం రూ.30 వేల ఆర్థిక సాయం అందించాలని..పం చాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు..డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని వారు డిమాం డ్ చేశారు.హామీలు అమలు చేయాలని బూదూరి గాంధీ డిమాండ్..ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బూదూరి గాంధీ మాట్లాడుతూ..గ్రా మ పంచాయతీ ఉద్యోగులు..కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయ న కోరారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత.. కనీస వేతనం..సా మాజిక భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరి ష్కరించకపోతే..పరిష్కరించే వరకు ఆందోళ నలను కొనసాగిస్తామని స్పష్టం ఆయన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల కార్య దర్శి ఇల్లూరి బిక్షమయ్య,అజ్మీర కిషన్,మేడి రాములు,కోటయ్య, బందెల కిరణ్,రవి, నరసింహారావు, రామ్ సింగ్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రమేష్,సైదులు,నాగేశ్వరరావు,సీత య్య,కృష్ణ,ప్రభాకర్, నాగయ్య, చారి, అప్పలయ్య, శ్రీను,రవికుమార్,ప్రభాకర్, భీమ్ సింగ్,వీరభద్రం,తదితరులు పా ల్గొన్నారు.

# పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం

కారేపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని మండల గౌడ్ సంఘం అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో కీర్తిశేషులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా సంఘం నేతలు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మంగళవారం ఆయనకు నివాళులర్పించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిస్తామని మోకు దెబ్బ కారేపల్లి గౌడ సంఘం సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పోల గాని శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ పాపన్నగౌడ్ చేసిన



సేవలు మరువలేనివని, తెలంగాణ వీరత్వానికి ప్రతీక అంటూ కొనియాడారు.అణగారిన వర్గాల మధ్య నుంచి ఎదిగి, వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. అని అన్నారు. సుమారు మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక అసమానతలు, దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక చారిత్రక తిరుగుబాటు. సామాన్యుడి నుంచి నాయకుడిగా, యోధుడిగా, పాలకుడిగా ఎదిగి తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసిన ప్రజా వీరుడు. అని కొనియాడారు. . ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని, అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చీమల దారి సత్యనారాయణ గౌడ్ దొంకల రవీందర్ గౌడ్ పెద్ద గౌడ్ తాళ్లూరు చంద్రయ్య గౌడ్ తాళ్లూరు కోటయ్య తాళ్ల శ్రీను పాసిని నాగేశ్వరరావు గౌడ్ కన్నె శ్రీనివాస్ గౌడ్ గాదె వినోద్ గౌడ్ బోయినపల్లి వెంకట్ గౌడ్ కొనకండ్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టి సి సి సదస్సుకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

కారేపల్లి ఆగస్టు 18 ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీన ఖమ్మంలో జరుగు తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సదస్సుకు హాజరు కావాలని కోరుతూ టిసిసి జాయింట్ సెక్రెటరీ తన్నీరు మధుసూదన్ రావు మండల కమిటీ సభ్యులు మంగళవారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయకులు మంగళవారం ఆహ్వానించారు. సింగరేణి మండల పాస్టర్ సమావేశం మంగళవారం కారేపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ టిసిసి స్థాపించి 12 సంవత్సరాలు 13వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న క్రమంలో వార్షికోత్సవ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు డేవిడ్ సుదర్శనం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కిరణ్ కుమార్లు ప్రసంగిస్తారన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులను ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిపారు. తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సదస్సు 22 ఆగస్టు ఉదయం 10 గంటలకు సిపిఎం మంచి కంటి భవనమందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సదస్సు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర



టీసీసీ జాయింట్ సెక్రెటరీ తన్నీరు మధుసూదన్ రావు ఖమ్మం జిల్లా యూత్ లీడర్ విలియం కేరి ప్రేమ్ సాగర్ బెల్లం సాల్మన్ రాజ్ బాబురావు భక్త సింగ్ జాన్సన్ బాలకిషన్ పాలరాజు సుగుణ ప్రసాద్ లాజరస్ కమలాకర్ బి బి బాబురావు ఏజీ స్టీఫెన్ పాల్ మోజెస్ లివిష్టం ఉపేందర్ అ ఖిల్ పేతురు కమలాకర్ రాజు జయరాజ్ ఆనందరావు కుమార్ తదితరులు పాల్గొన్నారు




## మండల కార్యాలయం ఎదుట చెత్తాచెదారం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు.





ఏన్కూరు,ఆగస్టు 18, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట..ఉన్న కాంప్లెక్స్ ప్రక్కన గడ్డి మొ క్కలు మొలసి..సైడ్ డ్రైనేజీ లో చెత్తాచెదారం పేరుకుపోయి..అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.గతంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన అనంతరం..వాటి కొమ్మలు,చెట్ల అవశేషాలను అక్కడే పడేసి వెళ్ళిపోయారు. మండల ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అధికారులు..కార్యాలయం పరిసరాల్లోనే గడ్డి మొలి చి..సైడ్ డ్రైనేజీ లో చెత్త పేరుకుపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయం ఎదుటే చెత్త కుప్పలు..మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గడ్డి మొలసి.. సైడ్ డ్రైనేజీలో చెట్ల వ్యర్థాలు..రోజురోజుకు చెత్తా చెదా రం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపి స్తున్నాయి.ప్రతి రోజూ అధికారులు..సిబ్బంది కార్యాలయానికి వస్తున్నప్పటికీ సమస్యను పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పారిశుధ్యంపై నిర్లక్ష్యమా..?ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన అధికారులు తమ కార్యాలయం పరిసరాల పరిశుభ్రతను విస్మ రించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయం ఎ దుట పేరుకుపోయిన చెత్తను..కొమ్మలను తొలగించి..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఉన్నతాధికారులు దృష్టి సారించాలి..మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిసరాల పారిశుధ్యంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి..నిర్లక్ష్యానికి కార ణాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాల పరి సరాల్లోనే అపరిశుభ్రత కనిపించడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది.

## బహుజన ఆత్మగౌరవ ప్రతీక పాపన్న గౌడ్

కామేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, తెలంగాణ తొలి రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ, జయంతి వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లి లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని పాపన్న గౌడ్ చిత్రపటానికి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మట్ట ఉప్పలయ్య, మండల సీనియర్ నాయకులు బంధం శ్రీను, బండి శ్రీను, దొంతు ఉపేందర్, జుజ్జురి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మొగులాయి దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అన్నారు.పాపన్న గౌడ్ బహుజన ఆత్మగౌరవ ప్రతీక అని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన వీరుడని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని కల్లుగీత కార్మికులకు చేయూత పెన్షన్లు ఇవ్వాలని, కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కల్లుగీత కార్మికుల పిల్లలకు చదువులకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు.ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ( కేజీ కేఎస్ ) నాయకులు డాక్టర్ పూజల శివ కృష్ణ, బండి వెంకటేశ్వర్లు, కేశగాని నాగయ్య, కేశ గాని శ్రీను, తాళ్లపల్లి అనంత రాములు, బంధం నరేష్, మహిళా సంఘం మండల నాయకురాలు మట్ట సరోజిని, సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను, కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ జరపల రామ్ సింగ్ నాయక్, కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. జి. క్లెమెంట్

**కల్లూరు, ఆగష్టు 18, (ప్రభాతవార్త**



ఈ నెల 23, 24 తేదీలలో సత్తుపల్లి లో జరిగే ఏఐటియుసి 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగర కార్పొరేటర్ బి. జి. క్లెమెంట్ కార్మికులను కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తో కలిసి కల్లూరు మండలంలో ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. కల్లూరు మండలం లోని మున్సిపల్, వివో ఏ , రిసోర్స్ పర్సన్స్, మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి ప్రాంతంలో తొలిసారి ఏఐటీయూసీ జిల్లా మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ఈ ప్రాంత కార్మిక వర్గం పై ఉందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన లేబర్ కోడ్ల కారణంగా కార్మికుల జీవితాల్లో దుబెట్టం వచ్చే పరిస్థితి ఉందన్నారు. గత 100 సంవత్సరాల్లో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ కాల రాస్తున్నారన్నారు . ఏ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం గురించి, దయతలిచో సంక్షేమం కోసమో చట్టాలు చేయలేదని కేవలం కార్మికుల పోరాట ఫలితంగా మాత్రమే ఆ చట్టాలు హక్కు చట్టాలుగా లభించాయన్న విషయాన్ని కార్మికులు మరవకూడదు అన్న. యూనియన్ పెట్టుకునే అధికారం, సమస్యలపై మాట్లాడే హక్కు , కనీస వేతనాలు, పారిశ్రామిక ప్రాంతాలలో కల్పించవలసిన వసతులు, పని ప్రదేశాలలో కార్మికులకు ఉండే సంక్షేమం తదితర అంశాలపై లేబర్ కోడులు ప్రభావం చూపిస్తున్నాయన్నారు. ప్రత్యక్షంగా ఉపాధిని కోల్పోయే పరిస్థితి కొన్ని అయితే సంక్షేమం, హక్కులు అడగకూడదని నిర్భంధించేయున్నాయన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తమ జాబితాలో మున్సిపాలిటీలను వేసుకోవడం కొరకు కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చారని, నేడు కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని 9 నెలలు గడుస్తున్న జీతాలు చెల్లించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీలో లోపు జీతాలు చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సయ్యద్ వజీర్ మియా, చిన్న, మణిరాజ్, బాబు గౌడ్, సుధాకర్ అంజలి, యశోద, వివో ఏల సంఘం నాయకురాలు వేము నాగమణి, కోనూరు నీలవేణి ఆర్పీ సంఘం నాయకులు జొన్నలగడ్డ కుమారి, ఉబ్బన రమాదేవి మధ్యాహ్న భోజనం వర్కర్ సీనియర్ నాయకులు ఖమ్మంపాటి వెంకటలక్ష్మి , బాగా సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

## కల్లూరు లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ప్రదర్శన

**కల్లూరు, ఆగష్టు 18, (ప్రభాతవార్త**

కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు మంగళవారం కల్లూరు లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో పేద కుటుంబాల కష్టాలను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ , పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. తొలుత రూ.50 వేలతో ప్రారంభించిన ఈ పథకం ఆర్థిక సహాయాన్ని అనంతరం రూ.1,00,116కు పెంచి, వేలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పథకానికి సంబంధించి న్యాయపరమైన అంశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సకాలంలో స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కల్లూరు నాగార్జునసాగర్ కాలువ కింద నాట్లు వేసిన రైతులకు నిరంతరంగా నీళ్ల అందించాలి అంటూ కల్లూరు సర్కిల్ ఎస్ ఈ వినతి పత్రం అందజేశారు.




# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన వేంసూర్ సర్పంచ్ ఎండి.ఫక్రుద్దీన్

**వేంసూర్,ఆగస్టు 18,(ప్రభాతవార్త.**



వేంసూరు గ్రామంలోని ప్రగతి నగర్ డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో, గ్రామ సర్పంచ్ ఎండి.ఫక్రుద్దీన్, పరిసరాల పరిశుభ్రత విషయంలో అద్భుతమైన కృషిని ప్రదర్శిస్తున్నారు. డబుల్ బెడ్రూమ్స్ ఉన్న ప్రతి గృహాన్ని,ప్రతి వీధిని స్వయంగా సందర్శిస్తూ, పరిశుభ్రతకు సంబంధించిన పనులను వ్యక్తిగతంగా పర్యవేక్షి స్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తూ,అనేక సమగ్ర చర్యలను ఆయన అమలు చేస్తున్నారు.ఇందులో భాగంగా,బ్లీచింగ్ పౌడర్ను వెదజల్లించడం,మురుగునీటి పారుదల వ్యవస్థను సమర్థవంతంగా ఏర్పాటు చేయడం,ఇంటింటి నుండి చెత్తను సేకరించే ప్రక్రియను పటిష్టం చేయడం,దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించడం వంటివి ఉన్నాయి.ఈ విధంగా ఆయన ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నారు.గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల శ్రేయస్సును కాంక్షి స్తూ,ఫక్రుద్దీన్ ఒక ఆదర్శవంతమైన సర్పంచ్గా విస్తృతంగా గుర్తింపు పొందుతున్నారు. సర్పంచ్ ఎండి.ఫక్రుద్దీన్ తో పాటు, ఉప సర్పంచ్ ఈడ కొండల్,నరసింహా,వార్డు మెంబర్ నభి,రమేష్,కిన్నెర మారయ్య ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సహకరించారు.

# కార్మికుల సమస్యలపై సివిల్ ఏజీఎంతో ఐఎన్టీయూసీ నేతల చర్చ

**రుద్రంపూర్, ఆగష్టు 18 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు ఎదుర్కొంటు న్న సమస్యలపై ఐఎన్టీయూసీ నాయకులు సివిల్ ఏజీఎంతో చర్చించారు. ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, సివిల్ డిపార్ట్మెంట్ ఏరియా పిట్ సెక్రటరీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఏజీఎంను కలిసి కార్మికుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏజీఎంకు అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఏజీఎం వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కల్లూరు లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జన్మదిన వేడుకలు

**కల్లూరు, ఆగష్టు 18, (ప్రభాతవార్త**



తెలంగాణ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ ఆఫీసు నందు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మరియు కల్లూరు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, షేక్ ఇస్మాయిల్, దార్ల నరసింహారావు, యాసా శ్రీకాంత్, శీలం కృష్ణారెడ్డి, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, కల్లూరు గౌడ సంఘం నాయకులు గుండ్ల రవీంద్ర, బొడ్డు కృష్ణ, గుండ్ల వెంకన్న, బొల్లం ఉపేందర్, బొడ్డు తిరుపతిరావు, బొడ్డు పిచ్చయ్య,ఇజ్జగాని వెంకటకృష్ణ, ముంజల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**పెనుబల్లి, ఆగష్టు 18, (ప్రభాతవార్త**

పెనుబల్లి మండల కేంద్రంలోని వీఎం బంజర్ లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాల వేసి కేక్ కట్ చేశారు.పాపన్న విగ్రహాలకు పక్కనే ఉన్నఅంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్న బీసీ వర్గాల అభ్యుదయం కోసం చేసిన సేవలు కొనియాడారు. జయంతి సభకు మల్లెల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు ఇవి రమేష్, బి ఆర్ఎస్ నాయకులు చెక్కిలాల మోహన్రావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ముందుగా గౌడ సంఘం సీనియర్ నాయకులు వంగా చిదయ్య సంఘం పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వంగా గిరిజాపతి, ఈదే కమలాకర్ రావు, దొంతుమాధవ్, తాళ్లూరి రవి, డాక్టర్ జాఫర్ అలీ, రాధాకృష్ణ, బజ్జూరి నాగేశ్వరరావు, కొప్పుల గోవిందరావు, కాటినేని శ్రీనివాసరావు, మంగు నాయక్, పంతంగి వెంకటేశ్వరరావు, తాండ్ర రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# పెనుబల్లి ఎంపీడీఓ గా సత్యనారాయణ

**పెనుబల్లి, ఆగష్టు 18, (ప్రభాతవార్త**



పెనుబల్లి ఎంపీడీవో గా జీవీ సత్య నారాయణ నియమితులు య్యారు. కొద్దిరోజుల క్రితం వరకు ఎంపీడీవో గా అన్నపూర్ణ విధులు నిర్వహించగా ఆమెకు బదిలీ కావడంతో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న వీరాస్వామికి ఫుల్ అడిషనల్ చార్జ్ ఎంపీడీవో గా విధులు నిర్వహించారు. మంగళవారం పూర్తిస్థాయి ఎంపీడీవో గా జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి పదోన్నతి పై పెనుబల్లి ఎంపీడీవోగా జీవీ సత్యనారాయణ బదిలీపై వచ్చారు మంగళవారం ఆయన ఇన్చార్జి ఎంపీడీవో వీరాస్వామి నుండి ఆయన బాధ్యతలను స్వీకరించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు జై గౌడ మండల కమిటీ అధ్యక్షులు కాసాని సతీష్ గౌడ్, కార్యదర్శి బొమ్మగాని పుల్లయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటంకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు కాసాని నాగేశ్వరావు గౌడ్



మాట్లాడుతూ బహుజన, నిమ్న కులాల వారిలో పోరాట పటిమను, చైతన్యమును కలిగించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చెప్పారు. భూస్వాముల, జమీందారుల, జాగీర్దార్ పైన తిరుగుబాటు సాగించిన పోరాట యోధుడు పాపన్న గౌడ్ అని ఆయన కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బండి పుష్పలత, తాత హనుమంతరావు, కాసాని లింగయ్య, పుట్ట సత్యనారాయణ, మల్లారపు నరసింహారావు, యడవల్లి హుస్సేన్, బోయినపల్లి శ్రీనివాసరావు, హరికృష్ణ, దళిత సంఘాల నాయకులు పగిడికత్తుల ఈదయ్య, పగిడికత్తుల నాగేశ్వరావు, గుండెపొంగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ లఅభివృద్ధి పట్ల అధికారుల నిర్లక్ష్యం, బిల్లుల చెల్లింపులలో జాప్యం, సర్పంచ్ ల హక్కుల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ప్లే కార్డులు చేతబట్టి ధర్నా, ఆందోళన నిర్వహించారు. మండల పరిషత్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బిల్లులను నిలిపివేయడం ద్వారా



పంచాయతీల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని సర్పంచ్ కోటి సైదారెడ్డి అన్నారు. సర్పంచ్ ల హక్కులను కాపాడటంతో పాటు గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, గ్రా మపంచాయతీలకు రావాల్సిన నిధులు, హక్కులను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో స్థానిక ఎంపీవో ఎం.శ్రీనివాసరావు సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి పెండింగ్ లో ఉన్న బిల్లులను మూడు రోజుల్లో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సర్పంచ్ కోటి సైదా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, బిఆర్ఎస్ నాయకులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శీను, నేలకొండపల్లి, తిరుమలాపురం, ముజ్జుగూడెం గ్రామాల సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కమదన ప్రవీణ్, బొడ్డు వసంత, బిఆర్ఎస్ నాయకులు ఎండి.వాజిద్, షేక్.హుస్సేన్, లింగం యలమంద, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యానికి పంగనామాలు..

## ఒంటిపూట విధుల్లో సిబ్బంది..

## ఇబ్బంది పడుతున్న పశుపోషకులు

**కూసుమంచి, ఆగస్టు 18 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలో పశువైద్యం పరేషాన్ లో ఉంది అనేది విమర్శలు సిబ్బంది పనితీరుతో తేటతెల్లం అవుతున్నాయి. కూసుమంచి తో పాటు, జీళ్లచెరువు, జక్కేపల్లి, పాలేరు, ఈశ్వరమాదారం, గట్టుసింగారం గ్రామాలలో సబ్ సెంటర్లు నడుస్తున్నాయి. ఆయా కేంద్రాలలో సిబ్బంది కొందరు మండల పశువైద్యాధికారిని ప్రసన్నం చేసుకుని తమ ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారనే విమర్శలు చర్చనీయాంశంగా మారాయి. కొన్ని సెంటర్లు అసలు తెరచుకో కుండానే ఉంటున్నాయనేది అక్షరసత్యం. ఇలాంటి పరిస్థితులలో రైతులు, కోళ్ళ, గొర్రెల,మేకల పెంపకందారులు తమ గ్రామాలలో సబ్ సెంటర్లు ఉన్నా, సిబ్బంది అందుబాటులో లేక నానా ఇబ్బం దులు పడుతూ...వ్యయప్రయాసలకు ఓర్చి మండలకేంద్రానికే వచ్చి తమ జంతువులకు వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి దాపురి స్తుంది. ఇది ఏ ఒక్కరోజుదో కాదు...మండలంలో నిత్యం జరుగుతున్న వాస్తవం.

**మధ్యాహ్నానికే ఇంటిబాట..?**

సిబ్బంది ఒకవేళ రాకరాక సబ్ సెంటర్ కు వచ్చినా..ప్రభుత్వ నిబంధనలప్రకారం ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 4గంటలవరకు తమకు కేటాయించిన సబ్ సెంటర్, లేదా ఆసుపత్రిలో తప్పకుండా ఉండాలి. మరి అలాంటి ప్రభుత్వ నిబంధన గాలికొదిలేసి మధ్యాహ్నాని కంటే ముందే తమ తమ సెంటర్లు మూసివేసి తాళాలు పకడ్బందీగా వేసి ఉడాయించడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలప్రకారం విధులకు హాజరుకాకుండా తమ ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నసిబ్బంది మండలపశు వైద్యాధికారిగా ఎవరు వచ్చినా కాకా పట్టి తమ ఇష్టారాజ్యంగా విధులకు డుమ్మా కొడుతూ..ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నట్లు కళ్లకు కట్టినట్లు కనపడుతుంది.




**చర్యలు తీసుకునే నాథుడెవరు..?**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో కీలకమైన మండలమైన కూసుమంచిలో పశువైద్య సిబ్బంది తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసకో వాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అసలే పశువైద్య విభాగంతో సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవం. ఉన్న సిబ్బంది కూడా తమఇష్టానుసారం విధులకు డుమ్మా కొట్టడం ఏంటని..? విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో విచారణ జరిపించి ఇంటిపూట విధులలో ఉంటున్న సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కోనాయిగూడెంలో మురుగు నీటితో దుర్గంధం

**. నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. మురుగు కాల్వలు శుభ్రం చేయక పోవడం, చెత్త ట్రాక్టర్లు తిప్పక, చెత్త చెదారం తో నిండిన ఖాళీ స్థలాలు వెరసీ దుర్గంధంతో కంపు కొడుతుంది.. ఇది ఎక్కడో కాదు సుమా...నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామ పంచాయతీ దుస్థితి ఇది. పంచాయతీ పాలకుల పట్టింపు లేక, పంచాయతీ అధికారి పర్యవేక్షణ కొరవడంతో పారిశుద్ధం అధ్వానంగా మారుతుంది. పంచాయతీలో ఉన్న వీధులలో మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవటంతో చెత్త చెదారం పేరుకపోయి, మురుగు నీరు కదలక దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామంలో ఫాగింగ్ విషయం ను ప్రజలు మరిచిపోయారు. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణ కోసం నెల రోజులకొకసారి మాత్రమే గ్రామంలో తిప్పుతున్నారు. దీంతో ప్రజల ఇళ్లలో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత



పంచాయతీ అధికారులు పంచాయతీ పాలకుల పని తీరు పై చర్యలు తీసుకోవాలని, వెంటనే గ్రామంలో ఫాగింగ్ చేయించాలని, మురుగు కాల్వలు శుభ్రం చేయించటం, ప్రతీ రోజు చెత్త సేకరణ కోసం పంచాయతీ ట్రాక్టర్ ను అన్ని వీధులలో తిప్పాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# హక్కుల కోసం పోరాడిన యోధుడు పాపన్నగౌడ్

**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**



అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. మంగళవారం పైనంపల్లి గ్రామం నందు బిజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బహుజనుల, నిమ్నవర్గాల ప్రజల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను ఆయన వివరించి చెప్పారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపీ ఓబీసీ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు పిట్టల సూరిబాబు, మండ లబిజేపీ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, జెల్లా సురేష్, కొండా హర్షవర్ధన్, రావెళ్ల మురళి, మూడు రమేష్, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**కూసుమంచి, ఆగస్టు 18 (ప్రభాతవార్త) :**



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేతన ఫౌండేషన్ నుంచి కూసుమంచి ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన 700 నోటుబుక్స్ కూసుమంచి ఎంఈఓ రాయల వీరస్వామి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. చేతన ఫౌండేషన్ ముఖ్య సభ్యుడు ముత్తినేని సురేష్ మాట్లాడుతూ. పేద విద్యార్థుల కోసం 20వేల రూపాయల విలువైన నోట్ బుక్స్ అందిస్తున్నామని, విద్యార్థులు వాటిని ఉపయోగించుకోవాలని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వాం ఉన్నత పాఠశాలకు 2లక్షల రూపాయల విలువైన ఎల్ఈడి టీవీ అందించామని, కరోనా సమయంలో లక్ష రూపాయల విలువైన 100 స్కూల్ బ్యాగ్ కిట్స్ అందించామని తెలిపారు. ఎంఈఓ వీరస్వామి మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా కృష్ణవేణి, హెచ్ ఎం భాస్కర్, సంతోష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల ఆక్రమణ పై విచారణ

**నేలకొండపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త:**

రాజేశ్వరపురం గ్రామం లోని దేవాలయం భూముల ఆక్రమణ పై మంగళవారం దేవాదాయ శాఖ కార్యనిర్వహాకాధికారి కే.శ్రీకాంత్ విచారణ నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు స్పందించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహాకాధికారి కె.శ్రీకాంత్ ఈ విచారణ చేపట్టారు. గ్రామం లోని పంచాయతీ పాలకవర్గ సభ్యులను, గ్రామ పెద్దలను దేవాలయ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ రాజగోపాలస్వామి, శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయంకు చెందిన మొత్తం 42.18 ఎకరాలు భూమి ఉంది. దీనిని పలువురు ఆక్రమించుకున్నారని స్థానికులు ఆరోపించారు. చాలా కాలం నుంచి ఆ భూములకు వేలం పాట నిర్వహించటం లేదని తెలిపారు. అసలు దేవాలయంకు చెందిన భూములు ఎంత వరకు ఉన్నాయో హద్దులు లేకుండా చేశారని పేర్కొన్నారు. కౌలు రైతులను కౌలు ఎంత చెల్లిస్తున్నారు, ఎవరికి ఇస్తున్నారు, అనే విషయాలను అడిగి తెలుసుకు న్నారు. దేవాలయ భూములను పరిశీలించారు. వెంటనే దేవాలయం భూముల హద్దులను నిర్ణయించేందుకు సర్వే చేయించాలని తహశీల్దార్ ను కోరనున్నట్లు ఆయన చెప్పారు. సమగ్ర విచారణ నివేదికను దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, గ్రామ పెద్దలు రాసాల కనకయ్య, అడపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఐటీఐ-ఏటీసీ విద్యార్థుల నూతన ఆవిష్కరణలు అభినందనీయం





**రాష్ట్రవ్యాప్తంగా 119 ఏటీసీ విద్యార్థుల మధ్య ఇన్నోవేషన్ పోటీలు**

**అత్యుత్తమ ఆవిష్కరణలకు అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలు**

**విద్యార్థులు పార్థసారథి, స్ఫూర్తి తయారు చేసిన ఈవీ లకు కమర్షియల్ సపోర్ట్**

**టాటా సంస్థ ద్వారా 100 మంది విద్యార్థులకు, టామ్ కామ్ ద్వారా జర్మనీ, జపాన్లలో ఉపాధి**

**గిరిజన ప్రాంత యువ రైతుల కోసం త్వరలో వ్యవసాయ సాంకేతిక కోర్సులు**

**రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 18:**

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ-అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనులు, భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో ఏర్పాటు చేసిన నూతన ఆవిష్కరణల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు పార్థసారథి, స్ఫూర్తి పాత వాహనాల విడిభాగాలతో పునర్వినియోగం చేస్తూ తయారు చేసిన ఎలక్ట్రిక్ వాహనాలను (ఈవీ ) ప్రత్యక్షంగా పరిశీలించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ఈవీ లకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించి మార్కెట్లో ఉపయోగపడే కమర్షియల్ వెహికల్స్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టాటా సంస్థతో కలిసి రూ. 4 వేల కోట్ల పెట్టుబడితో రాష్ట్రవ్యాప్తంగా 119 ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మణుగూరులోని 100 మంది విద్యార్థులకు టాటా సంస్థ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారు. 119 ఏటీసీ విద్యార్థుల మధ్య నూతన ఆవిష్కరణల పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి అవార్డులు, ఉద్యోగాలు ఇస్తాం అన్నారు. రూ. 90 కోట్లతో టామ్‌కామ్ ద్వారా జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ ఇచ్చి జర్మనీ, జపాన్లలో ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారు. చెన్నూరులో ఇప్పటికే 100 మందికి శిక్షణ ఇస్తున్నాం అన్నారు. మారు మూల గిరిజన ప్రాంత యువ రైతుల కోసం వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక కోర్సులను తెస్తాం అని అన్నారు. ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో మణుగూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే లక్ష ఉద్యోగాలు భర్తీ చేశామని, రాబోయే రెండున్నర ఏళ్లలో మరో లక్ష ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో ఏటీసీ ఏర్పాటు కావడం అభినందనీయమని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. విదేశీ భాషలు నేర్చుకుని యువత గ్లోబల్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక బొగ్గు గనులు, బీటీపీఎస్, ఐటీసీ వంటి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తే యువతకు మెరుగైన ఉపాధి దక్కుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థుల కోసం మణుగూరు వద్ద రెసిడెన్షియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. రోబోటిక్స్, ఏ ఐ , సీఎన్ సీ వంటి ఆధునిక కోర్సులకు డిమాండ్ ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. పరిశ్రమల అనుసంధానం కోసం ప్రత్యేక జాబ్ మేళా, డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ జాయింట్ డైరెక్టర్ నగేష్, టామ్‌కామ్ ఈఓ గౌస్ పాషా, రతన్ టాటా ఆర్డీడీ కోటేశ్వరరావు, ఐ టీ ఐ, ఏటీసీ ప్రిన్సిపాల్ సారంగపాణి, తహసిల్దార్ నరేష్, ఎం డీ వో శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ పాల్గొన్నారు.



## మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**కలెక్టరేట్ (ప్రభాతవార్త) ఆగస్టు 18**

మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాంక్ బండి వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. అన్యాయం, దోపిడి, ఆసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిని జి. జ్యోతి, డాక్టర్. రాజశేఖర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ బి. జానయ్య, నాయకులు అమర్ గాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, పోలంపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, గజ్జల్లి వెంకన్న, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా ప్రమాణాల పెంపు

**మౌలిక వసతుల బలోపేతానికి ప్రాధాన్యత**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలు వేదికలుగా నిలవాలి**

**విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాలి**

**పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ఆగస్టు18, ప్రభాతవార్త:**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలు వేదికలుగా నిలవాలని, ప్రభుత్వ విద్యా ప్రమాణాల పెంపుతో పాటు మౌలిక వసతుల బలోపేతా నికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ లోని ఖమ్మం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, వియంసి చైర్మన్ దివాకర టీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యాలయంలోని విద్యా ప్రమాణాలు, విద్యార్థుల పరీక్ష ఫలితాలు, ప్రవేశాల పరిస్థితి, సహపాఠ్య కార్యక్రమాలు, పీఎం శ్రీ కార్యక్రమాల అమలు, డిజిటల్ విద్య, మౌలిక వసతులు, విద్యార్థుల భద్రత, విద్యాలయ అభివృద్ధికి అవసరమైన కార్య చరణ, అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్షి ంచారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ ముందుగా విద్యాలయం లో గత విద్యా సంవత్సరంలో సాధించిన విద్యా ఫలితాలు, విద్యార్థుల ప్రగతి, సహ పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన విజయా లపై అధికారులు, ఉపాధ్యాయుల నుంచి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యా సామ ర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ, వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యా ర్థులలో కేవలం పుస్తక పరిజ్ఞానాన్ని పెంపొందించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉపాధి అవకాశాలను ఎదుర్కొనే విధంగా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు



కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో కొత్తగా మొత్తం 256 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు సమావేశంలో అధికారులు వివరించారు. ఇందులో 1వ తరగతిలో 121 మంది విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు కల్పించగా, కేవీఎస్ నిబంధనల ప్రకారం మరో 22 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు వివరించారు. విద్యార్థుల ప్రవేశ ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు తప్పనిసరిగా ఉండాలని కతలెక్టర్ సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధం, మరుగుదొడ్లు, విద్యుత్, డిజిటల్ పరికరాలు వంటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిజిటల్ విద్యకు ప్రాధాన్యవిద్యాలయంలో డిజిటల్ విద్యకు అందుబాటులో పాఠశాలలో 55 కంప్యూటర్లు, హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్, వై-ఫై కనెక్టివిటీ, 25 ఈ-క్లాస్‌రూమ్‌లు/ ఇంటరాక్టివ్ బోర్డు ప్యానెల్స్ అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. సీనియర్, జూనియర్ కంప్యూటర్ ల్యాబ్‌లను విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. విద్యాలయ అవసరాలను సమీక్షించిన సందర్భంగా పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సమావేశం చర్చించారు. విద్యాలయంలో ప్రధాన సమస్యలుగా గుర్తించిన సమస్యలపై, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలో చెట్ల కొమ్మలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పాములు సంచరించే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కోతి బెడద నివారణకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని, విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగించే అప్రోచ్ రోడ్డును సురక్షితంగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు పర్యావరణ కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్ జి. విజయలక్ష్మి ్మ, వెంకటరమణ, డివైఎస్వో టి. సునీల్ రెడ్డి, ఆర్!!బీ ఎస్ఈ యుగంధర్, డి. నవీన్ కుమార్, మెడికల్ ఆఫీసర్ యం. మహేందర్ రెడ్డి, పెరెంట్స్ మెంబర్ యం. అనిత, అధికారులు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరల మంట..జేబుకు చిల్లు..!

**వంటింటి నుంచి పండుగ షాపింగ్ వరకు ధరల దెబ్బ. నిత్యవసరాల నుంచి..మొబైల్స్ వరకు పెరుగుతున్న భారం.**

ఏన్కూరు,ఆగస్టు18,(ప్రభాతవార్త):



జీతం అదే..ఖర్చు మాత్రం కొండెక్కుతుంది.నెల మొదట్లో చేతికొచ్చిన ఆదాయము..అద్దె..పిల్లల ఫీజులు..కరెంట్ బిల్లు..పెట్రోల్..గ్యాస్ కే కరిగిపోతుంది.మిగిలిన మొత్తంతో నెల అంతా నెట్టుకొద్దామంటే..వంటింట్లో ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.బియ్యం నుంచి పప్పుల వరకు..వంట నూనె నుంచి పాలు..కూరగాయల వరకు..సబ్బు నుంచి షాంపూ వరకు ప్రతి వస్తువు ధర సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతుంది.గతంలో పదివేల రూపాయలతో..సరిపో యిన నెలవారీ కిరాణా ఖర్చు ఇప్పుడు..15 వేల రూపాయల వరకు చేరుతుందని గృహిణులు వాపోతున్నారు.ఒ క్కొ వస్తువుపై పెరిగింది కొద్ది రూపాయలే అనిపించినా..నెలాఖరుకు లెక్కిస్తే..వేల రూపాయల అదనపు భారం ప డుతుంది.ఆదాయం పెరగకుండానే ఖర్చులు పెరుగులు పెడుతుండటంతో..మధ్యతరగతి కుటుంబాలు పొదుపు ను పక్కనపెట్టి అవసరాలు తీర్చుకోవడానికే ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు పండుగల సీజన్ ద గ్గర పడుతుండటంతో ధరల మోత మరింత పెరుగుతుందేమోనన్న ఆందోళన వినియోగదారులను వెంటాడుతుం ది.చిన్న పెంపే..మొత్తం బిల్లు భారీ..టూత్ పేస్ట్..సబ్బులు..షాంపులు..డిటర్జెంట్లు..బిస్కెట్లు..ప్యాకేజ్డ్..ఆహార పదార్థాల ధరలు కూడా క్రమంగా పెరుగు తున్నాయి.ఒక వస్తువు ధరలో పెరుగుదల స్వల్పంగానే కనిపిస్తున్నా అన్ని వస్తువులను కలిపి కొనుగోలు చేసేసరికి నెల వారీ బడ్జెట్ పై భారీ ప్రభావం పడుతుంది.ఇప్పటికే ఇల్లు అద్దెలు..స్కూల్ ఫీజులు..విద్యుత్..రవాణా ఖర్చుల తో సతమతమవుతున్న పేద..మధ్యతరగతి కుటుంబాలకు నిత్యవసరాల ధరల పెరుగుదల మరింత భారముగా మారుతుంది.మార్కెట్ కు వెళ్లిన ప్రతిసారీ ధరల్లో మార్పు కనిపిస్తుండటంతో కుటుంబాల పొదుపు ప్రణాళికలు కూ డా తలకిందులు అవుతున్నాయి.ధర అదే.. సరుకు తక్కువ..! ముడి సరుకుల ధరలు..రవాణా వ్యయాలు పెరగడం..పరిశ్రమల ఉత్పత్తి వ్యయంపై ప్రభావం చూపుతుంది.దీంతో కొన్ని కంపెనీలు నేరుగా ధరలు పెంచుతుండగా..మరికొన్ని ధరలను అలాగే ఉంచి ప్యాకెట్ లో పరిమాణాన్ని తగ్గిస్తున్నాయి.బిస్కెట్ ప్యాకెట్లు..సబ్బులు..షాంపూ సాచెట్లు..ఇతర ప్యాకేజ్ ఉత్పత్తుల్లో ఈ విధానము కనిపిస్తోంది. దీంతో వినియోగదారులు ధరను మాత్రమే కాకుండా ప్యాకెట్ పై ఉన్న బరువు..పరిమాణాన్ని కూడా పరిశీలించా ల్సిన పరిస్థితి ఏర్పడింది.పండుగల ముందే..ధరల మోత...వినాయక చవితి..దసరా..దీపావళి వంటి పండుగల సీజన్ లో సాధారణంగానే కొనుగోళ్లు పెరుగుతాయి.కొత్త దు స్తులు..గృహోపకరణాలు..మొబైల్ ఫోన్లు..టీవీలు..ఫ్రిడ్జ్ లు..వాషింగ్ మిషన్లు..వాహనాలకు డిమాండ్ అధికంగా ఉంటుంది.అయితే ఈసారి పండుగల సీజన్ కు ముందే నిత్య అవసరాలతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు..గృహో పకరణాలు..సౌందర్య ఉత్పత్తులు..వస్త్రాలు..వాహనాల ధరలు పెరుగుతుండటం వినియోగదారులను కలవర పె డుతుంది.ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే పండుగ కొనుగోళ్ల పైనా ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది.పొదుపు మాటేమో.. నెల గడిస్తే చాలు..! పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా..ఆదాయము పెరగకపోవడమే సామాన్యుడిని ఎక్కువ ఇబ్బంది పెడుతుంది.ఒకప్పుడు నెలవారీ ఆదాయంలో..కొంత మొత్తాన్ని పొదుపు చేసిన కుటుంబాలు..ఇప్పుడు అదే సొమ్మును ని త్యఅవసరాల కోసం వెచ్చించాల్సి వస్తోంది.పిల్లల చదువు..వైద్యం..భవిష్యత్తు అవసరాల కోసం దాచుకోవలసిన మొత్తాన్ని కూడా రోజువారి ఖర్చులకు మళ్లించాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు.అవసరం లేని కొనుగోళ్ల ను వాయిదా వేయడం..ధరలను పోల్చి చూసుకోవడం..ప్యాకెట్ల బరువు..పరిమాణాన్ని పరిశీలించడం ద్వారా..ఖ ర్చులను కొంతమేరకు అదుపులో పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మద్దులపల్లి లో ముమ్మరంగా క్లోరినేషన్

కామేపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో మంగళవారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజారోగ్య పరిరక్షణ కొరకు ముందస్తుగా సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది పారిశుద్ధ్య పనులను నిర్వహించారు.మంచినీటి వనరులను శుద్ధి చేశారు. మురికి నీటి గుంటలను పూడ్చివేశారు.పైప్ లైన్ లీకేజీ పనులను చేపట్టారు. రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. దోమల నివారణకు చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్, పంచాయతీ సిబ్బంది మోషే, చిప్పలపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు పెంపుదలకు పంట కుంటలు దోహదం

కామేపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త):



పంట కుంటల నిర్మాణం నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, సర్పంచ్ దీను అన్నారు.కామేపల్లి మండలం జగన్నాథ్ తండాలో పంట కుంట ( ఫారం ఫండ్ ) పనులను మంగళవారం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడారు. మండలంలో పంట కుంటల నిర్మాణం అన్ని పంచాయతీలలో చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా పనులు చురుకుగా సాగుతున్నట్లు వివరించారు.రైతులు పంట కుంటల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేటు శ్రీను, రైతు బానోతు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాలుగా బాగుచేస్తున్నా..

**ఇల్లు గడవట్లేదు..పారిశుద్ధ కార్మికుల ఆవేదన సమస్యల పరిష్కరించి ఆదుకోవాలని వేడుకోలు.**

.కొణిజర్ల ఆగస్టు 18 (ప్రభాత వార్త):




గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే అందులో నివసించే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారనేది సత్యం.. అట్టి గ్రామాలను అనునిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్ది ప్రజారోగ్యానికి పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల బతుకులు చూస్తే మాత్రం కనీసం ఇల్లు గడవని దుస్థితిలో ఉన్నారనేది సత్యం. ప్రభుత్వాలు పారిశుద్ధ కార్మికుల కష్టాన్ని ప్రత్యేకంగా గుర్తించి ,మెరుగైన జీవన భృతి కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుతూ నిరసన చేపట్టి ప్రభుత్వాన్ని వేడుకుంటున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడింది. మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మండల పరిషత్ కార్యాలయా ల ఎదుట గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షకు పిలుపులోభాగంగా..స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయం ఎదుట అన్ని గ్రామాల పారిశుధ్య కార్మికులు నిరసన చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి సిఐటియు కన్వీనర్ చెరుకుమల్లి, వేమిరెడ్డి ,సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో దీక్షా శిబిరం ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా బాగు చేసి తీర్చిదిద్ది ప్రజారోగ్యానికి పాటుపడుతున్నా కానీ ప్రభుత్వం వారి శ్రమను గుర్తించడం లేదని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని , నేడు కూడా మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. అదే విధంగా ఆగస్ట్ 24, 25, 26 తేదీల్లో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టబోతా ఉన్నాం. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో సుమారు 53,000 మంది పంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారు గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికుల సేవలందిస్తున్నారు. అటువంటి పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ల తరబడి పనిచేసిన పనికి భద్రత, కనీస వేతనాలు, పి ఎఫ్,ఈ ఎస్ ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు ఆ ఊసే లేదు. పంచాయతీ కార్మికులు శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించేటటువంటి పరిస్థితి లేదు . ఈ రోజున గ్రామపంచాయతీ వర్కర్లు చేసే దీక్షలు న్యాయమైనవని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని అదే విధంగా రెండవ పిఆర్సి లో గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అక్రమంగా సిబ్బందిని తొలగిస్తున్న సర్పంచుల పైన ప్రభుత్వ ఉత్తర్వులు కనుగుణంగా చట్టమైన చర్యలు తీసుకోవాలి. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం 30000 ఆర్థిక సహాయం అందించాలి.అదేవిధంగా వయసు పైబడిన అనారోగ్యం పాలైన మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పని కల్పించాలి. పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో వేతనాలు జమ చేయాలని ఈ డిమాండ్లను సాధించుకోవడం కోసం ఈ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తూ ఉన్నాం గ్రామ పంచాయితీ కార్మికులందరూ కూడా ఐక్యంగా సమస్యలు సాధించుకునే దాని కొరకు ఐక్యంగా కథలాలని సంఘటితమై పోరాటం ద్వారా మాత్రమే మన హక్కులను సాధించుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు నరేష్, గరిడేపల్లి భాస్కర్, భూక్య నారాయణ, గుగులోతు రాంబాబు, కంపసాటి సత్యనారాయణ, షేక్ మదర్,షేక్ నాగులుమీరా, వీరభద్రం, రామకృష్ణ,జ్యోతి, రమణ, ఈశ్వరమ్మ వివిధ గ్రామపంచాయతీ వర్కర్స్ హాజరైనారు.

# యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధిగా జాలే శ్రీను యాదవ్

కామేపల్లి, ఆగస్టు 18 (ప్రభాతవార్త ):

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన జాలే శ్రీను యాదవ్ ను యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ యాదవులను ఐక్యం చేసి బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని,బీసీలను సంఘటితం చేసి చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తా ని తెలిపారు.యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు యాదవ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కురాకుల నాగభూషణం యాదవ్,జక్కుల శ్రీను యాదవ్ కు ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు. యాదవులు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి, సంక్షేమం కోసం యాదవులందరూ ఒక్కటై ముందుకు సాగాలని యాదవ చైతన్య వేదిక పిలుపునిచ్చింది. సమాజంలో హక్కుల సాధనకు,యువతకు సరైన అవకాశాలు కల్పించడానికి, విద్య,రాజకీయ రంగాలలో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఐక్యతే ఏకైక మార్గమని సంఘం నాయకులు తెలిపారు. సమాజంలో ఎదుర్కొంటున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క యాదవ సోదరుడు,సోదరి ఐక్యంగా నిలబడాల్సి న అవసరం ఉందని అన్నారు. సమాజంలోని సమస్యల పరిష్కారానికి, శ్రేయస్సుకు కట్టుబడి ఉంటామని, యాదవ ఐక్యతను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రాబోయే రోజుల్లో పలు విస్తృత స్థాయి సమావేశాలు ,కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

# పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేయొద్దు

**ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొడతాం**

**ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి జిల్లా సహాయ కార్యదర్శి వినయ్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 18 ప్రభాతవార్త:



పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడటం తగదని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ ధ్వజమెత్తారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానం చేయడాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీ ముసుగులో పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల ఆస్తులను ప్రైవేటీకరించడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసే అర్హత కోల్పోయి, కార్పొరేట్ కంపెనీల్లో తక్కువ వేతనాలకే పనిచేసే పరిస్థితులు దాపురిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా విద్యార్థులకు ఎంతో కాలంగా అమల్లో ఉన్న లాటరల్ ఎంట్రీ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1957 నుంచి ఎంతో మంది సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యారంగాన్ని దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పాలిటెక్నిక్ కమిటీ సభ్యులు సలిగంటి జయదీప్, రామ్ చరణ్, సాయి రామ్, వడ్డేబోయిన యశ్వంత్, ముదిగొండ నిరీక్షణ, సన్నీ, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టీబీ ఎక్స్‌రే వైద్య శిబిరం ప్రారంభం

**డివిజన్ ప్రజలు ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి**

సుజాతనగర్ ఆగస్టు 18 ప్రభాతవార్త.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్, సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల నాయకులగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రైమ్ మినిస్టర్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ (శిలీగితీతి) టీబీ ఎక్స్ రే వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతలపూడి శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డాక్టర్ వెంకటేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ... డివిజన్ లోని ప్రజలందరూ ఈ ఉచిత టీబీ ఎక్స్ రే క్యాంపు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు. వ్యాధి లక్షణాలను ముందస్తుగానే గుర్తించి తగిన వైద్యం పొందడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సాయి కుమార్, హెల్త్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వి చిన్నమ్మాయి, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, గంగా, టీబీ అలర్ట్ ఇండియా బృందం సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన మంత్రి వివేక్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 18 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయం, పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న గ్రంథాలయమును కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా సౌకర్యాలు కల్పించడంతో పాటు, గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు పనితీరును మంత్రి అభినందించారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ఇన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు. మంత్రి గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు ఆనందం వ్యక్తం చేశారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలి

దమ్మపేట రూరల్ ఆగస్టు 18 ప్రభాతవార్త :గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జీతాలు జమ చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజుల రిలే దీక్షలను ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు తగ్గట్లుగా గ్రామపంచాయతీ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచలేదని ఎన్నికల కంటే ముందు జరిగిన సమ్మె శిబిరాల వద్దకు ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చి హామీలు ఇచ్చిరన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ : 26 వేలు ఇవ్వాలని రెండో పిఆర్సి వర్తింపజేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 ను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, విజయలక్షి ్మ, భవాని, మల్లేశ్వరి, యశోద పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

ఆళ్లపల్లి 18ఆగష్టు ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో అంగరంగ వైభవంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు గౌడ సంఘం తాళ్లపల్లి వెంకన్న ఆధ్వర్యంలో గౌడ కులస్తులు ద్విచక్ర వాహనాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి బొడ్రాయి సెంటర్లో సర్వాయి సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి పెద్దమనిషి తాళ్లపల్లి వెంకన్న జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ18వ శతాబ్దపు ప్రారంభంలో తెలంగాణ ప్రాంతంలో మొఘల్ సామ్రాజ్య విస్తరణ, స్థానిక జమీందార్ల పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు, బహుజన విప్లవ యోధుడు. బహుజన సామ్రాజ్యం నెలకొల్పుడం కోసం ఆనాడు గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని జెండాను ఎగరవేసిన తొలి బహుజన చక్రవర్తి పాపన్న అన్నారు. పాపన్న గౌడ్ సామాజిక, సమానత్వం, కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు యాసారపు బాబు తాళ్లపల్లి రామ్మూర్తి ,రమేష్ ,నవీన్ ,కృష్ణ హరి ,పొదిల రాము, వగలబోయిన సతీష్ ,భూర్ణ రాంబాబు, చామకూరి నరేష్ ,రణం మల్లికార్జున్ కొంపెల్లి సాంబయ్య ,కోరుకొప్పల యాకయ్య ,యాసారపు జనార్ధన్ బత్తిని శ్రీను, మందపురి అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలకు రావాలని జిల్లా ఎస్పీకి ఆహ్వానం

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 18 ప్రభాతవార్త:



ఈనెల 30వ తేదీన పాల్వంచ ఇంజనీరింగ్ అసోసియేషన్ హాల్ లో జరగనున్న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, యూనిటీ గోల్డ్స్ జిమ్ నిర్వాహకులు ఎం.డి.నూర్, ఎండి.జాకీర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్పీకి పోటీల గురించి వివరించి పోటీల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందులో భాగంగా జిల్లాలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంలో జిల్లా స్థాయి ఎంకరేజ్మెంట్ బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## టీయుసీఐ ఆధ్వర్యంలో ఈనెల 20న కలెక్టరేట్ ధర్నా

**జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 18:



గౌరవప్రద జీవన కనీస వేతనం కోసం ఆగస్టు 20న ట్రేడ్‌యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీయుసీఐ ) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఆందోళనల్లో భాగంగా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు తెలిపారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో కార్మికులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధమైన కనీస వేతనాలు కార్మికులు, వారి కుటుంబాల వాస్తవ అవసరాలపై ఆధారపడి లేవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫై చేసిన అవసరాల ఆధారిత కనీస వేతనం కంటే చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. తక్కువ వేతనాలు లక్షలాది మంది కార్మికుల ను, వారి కుటుంబాలను గౌరవప్రదమైన జీవన ప్రమాణాల కంటే తక్కువగా జీవించేలా చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమమే లక్ష ్యంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి కార్మికలోకం పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. పాఠశాల కార్మికులు శిరీష, సునీత, రమాదేవి, నిర్మల, స్వరూప, అరుణ, రాధ, స్రవంతి పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 18:

వాతావరణ పరిస్థితులతో పాటు ఆయా ప్రాంతాల భూములకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసేందుకు అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు. మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ రంగంపై ఎల్నినో ప్రభావం అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని, దీన్ని అధిగమించేందుకు రైతులు వరి పంటకు బదులుగా అపరాలు, పెసర, కంది, ఆయిల్ ఫామ్ సాగు చేపట్టవలసిందిగా కోరారు. అనంతరం కొత్తూరు గ్రామ పరిధిలో ఆ గ్రామానికి చెందిన రామారావు అనే రైతు సాగు చేసిన పెసర పంటను క్షేత్ర సందర్శన చేసి తగు సూచనలు ఇచ్చారు. కొత్తగూడెం సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ రావు, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, ఏఈఓలు సాయిభాను, విజయభాను, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సంజీవిని"లా ఉద్దీపకం-3

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 18)



గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల పెంపు ప్రాథమిక విద్యలో బలమైన పునాదులు ఏర్పరచడం అనే గొప్ప లక్ష ్యంతో ఐటిడిఏ పీఓ రాహుల్ సారథ్యంలో రూపుదిద్దుకున్న "ఉద్దీపకం-3" స్పెషల్ ప్రోగ్రామ్ గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ఒక సంజీవిని లాంటిదని ఏ.హెచ్.ఎస్. ఆర్లగూడెం పాఠశాల హెచ్.ఎం. కే. సోమశేఖర్ అభివర్ణించారు మంగళవారంఉద్దీపకం-3 ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న అభ్యసన లోటును అధిగమించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ముఖ్యంగా విద్యార్థుల స్థాయికి అనుగుణంగా రూపొందించిన బోధనా అంశాలు సరళమైన పద్ధతులు నిరంతర అభ్యాసం ద్వారా విద్యార్థుల్లో చదవడం రాయడం అర్థం చేసుకోవడం గణిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.ఉద్దీపకం-3లో 1, 2 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలను బలోపేతం చేసేలా రూపొందించారు అదే విధంగా 3, 4, 5 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు గణితం అంశాల్లో అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించడం విశేషంప్రతి విద్యార్థి తన స్థాయి నుంచి ముందుకు సాగేందుకు వీలుగా ఉద్దీపకం 3 లోని కార్యకలాపాలు రూపొందించబడ్డాయి ఉపాధ్యాయులకు కూడా బోధనను మరింత సులభతరం చేస్తూ విద్యార్థులకు ఆసక్తికరంగా అభ్యాసం అందించేలా ఈ ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం అభినందనీయమని హెచ్ఎం అన్నారుగిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి విద్య ద్వారా భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పించడమే ఉద్దీపకం 3 ప్రధాన లక్ష ్యం అని ఆయన పేర్కొన్నారు ఐటిడిఏ పీఓ రాహుల్ సారథ్యంలో రూపొందిన ఈ కార్యక్రమం గిరిజన విద్యా రంగంలో ఒక మంచి మార్పుకు నాంది పలుకుతుందని అన్నారుఉద్దీపకం 3 కేవలం ఒక విద్యా కార్యక్రమం మాత్రమే కాకుండా విద్యార్థుల అభ్యసన లోటును పూడ్చే సాధనం ఉపాధ్యాయులకు మార్గదర్శకం గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్లగూడెం ఎస్ సి ఆర్ పి లక్ష్మీ ్మనారాయణ స్కూల్ హెచ్ఎం రవి ఉపాధ్యాయులు రుక్మిణి వార్డ్ మెంబర్ రామ్ చిట్టి శేకర్ హరి రాంబాబు బతకయ్య గ్రామస్థులు పాల్గొన్నారు

## నేటి బాలురే రేపటి పౌరులు

### అన్నం శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు

ఖమ్మం అర్బన్,ఆగస్టు18 (ప్రభాతవార్త )



నేటి బాలురే రేపటి పౌరులని అన్న పౌండేషన్ వ్యవస్థాపకుడు అన్న శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, నాగాండ్ల కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం 3వ డివిజన్ లో గ్రీష్మ ట్యూషన్ సెంటర్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలురే రేపటి భావి భారత పౌరులని అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అన్నట్లుగా ప్రతి పౌరుడు కలలు కలలని ఆ కలలని నెరవేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రీష్మ ట్యూషన్ ను స్థాపించిన కొర్ర శరత్ శుభాకాంక్షలు తెలుపుతూ.. శరత్ చిన్న వయస్సు నుండి మంచి తనం, పెద్దల పట్ల వినాయత, సంస్కారం కనపరిచే మంచి వ్యక్తి అని కొనియాడారు.



మలీద్ మనీష్ మాట్లాడుతూ..విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ నాయకులు మలీద్ మనీష్, ఒకటో డివిజన్ నాయకులు గుర్రం వెంకటరమయ్య,తేజవత్ వీరన్న, ప్రధానోపాధ్యాయులు చిలకబత్తిని కనకయ్య, టీచర్ జ్యోతుల సోమేశ్, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్తంబాద్రి హాస్పివిశ్రాంత పోలీసు అధికారులకు ఉచిత వైద్య శిబిరం

ఖమ్మం వైద్య విభాగం ఆగస్టు 18 (ప్రభాత వార్త )

ఖమ్మం నగరం నెహ్రూ నగర్ లోని స్తంబాద్రి హాస్పిటల్ లో విశ్రాంత పోలీసు అధికారుల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మంగళవారం సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ ఈ వైద్య శిబిరంలో పాల్గొని రిటైర్డ్ పోలీసు అధికారులకు గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు.వైద్య పరీక్షల్లో రిటైర్డ్ ఎస్ఐ సి.హెచ్. రంగారావుకు గుండె పనితీరులో సమస్యలు ఉన్నట్లు, గుండెలో బ్లాకులు ఉన్నట్లు గుర్తించిన డాక్టర్ హర్ష తేజ వెంటనే తగిన వైద్య చికిత్స తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ హర్ష తేజ మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా వయస్సు పెరిగిన వారు ఎలాంటి నిరక్ష ్యం చేయకుండా వైద్యుల సలహాలు పాటించాలని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో పలువురు విశ్రాంత పోలీసు అధికారులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విశ్రాంత పోలీసు అధికారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు.



## న్యాయ కళాశాల నిర్మించాలి

### చర్ల నుండి భద్రాచలం వరకు పాదయాత్రగా

### గొండ్వానా సంక్షేమ పరిషత్ నాయకుడు సోంది వీరయ్య పాదయాత్ర

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 18)




భద్రాచలం కేంద్రంగా ఏజెన్సీ ప్రాంతంలో న్యాయ కళాశాల నిర్మించాలని డిమాండ్ చేస్తూ గొండ్వాన సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య పలువురు నాయకులు మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పాదయాత్ర నిర్వహించారు న్యాయ కళాశాల నిర్మించాలని డిమాండ్ చేస్తూ చర్ల నుండి భద్రాచలం వరకు పాదయాత్రను చేపట్టారు చర్లలో ప్రారంభమైన పాదయాత్ర మంగళవారం సాయంత్రం దుమ్ముగూడెం మండలానికి చేరుకుంది ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తున్న వీరయ్య కు పలువురు ఆదివాసి సంఘ నాయకులు దుమ్ముగూడెం మండలంలో మద్దతు తెలిపారు చిన్న నల్లబెల్లి గ్రామం వద్ద మాజీ ఎంపీపీ రేసు లక్షి ్మ పాదయాత్రకు మద్దతు తెలిపింది ఈ సందర్భంగా సోంది వీరయ్య మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంత ఆదివాసి హక్కులను కాపాడాలని అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ పాదయాత్రలో గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ కార్యదర్శి సాయి వెంకటేష్ వాసం రామకృష్ణ పాయం సన్యాసి దుమ్ముగూడెం మండల ఆదివాసి నాయకులు సోంది మల్లుదొర కోడి చంటిబాబు వర్సా చిన్నారావు నాగేంద్ర తిరుపతిరావు చిన్నారావు కొరస సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు




## కనీస వేతనాలు రూ.39వేలు అమలు చేయాలి

### టి యు సి ఐ డిమాండ్

### ఈ నెల 20న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ఖమ్మం వైద్య విభాగం ఆగస్టు 18 (ప్రభాతవార్త )



ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కనీస వేతనం రూ.39 వేలు అమలు చేయాలని టి యు సి ఐ యూనియన్ డిమాండ్ చేస్తుందని అనుబంధ సంస్థ నాయకులు అంబేద్కర్,ఆశోక్ లు అన్నారు. మంగళవారం హాస్పటల్ ప్రాంగణంలో కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (టి యూ సి ఐ)అనుబంధం నాయకులు అంబేద్కర్, అశోక్, లు , మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలజీవోలను అమలు చేయకుండా కార్మికులను బానిసలుగా పనిచేపిస్తున్నారని వారు ఆరోపించారు, చట్టబద్ధమైన కనీస వేతనం అనేది కార్మికుల అవసరాల ఆధారిత వేతనంగా ఉండాలని టి యు సి ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు.కార్మికులు జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలతో కూడిన మూడు యూనిట్ల ప్రామాణికతతో శ్రామిక కుటుంబాలను కనీస వేతనాన్ని అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనం 39వేల 373 రూపాయలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరామన్నారు.ఈనెల 20న జరిగే ధర్నాన్ని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల వద్ద గ్రూప్ మీటింగులు, ప్రదర్శనలు, కరపత్రాల ద్వారా,విస్తృత ప్రచారం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చామన్నారు. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది ఒక బిక్ష కాదని ప్రతి కార్మికుడు అర్థం చేసుకోవాలని చట్టపరమైన హక్కు ఆరోగ్యం పని సామర్థం, గౌరవంతో జీవించటానికి కార్మికులకి కనీస వేతనాలు అమలు చేయాలని వారు కోరామన్నారు. రేపు జరిగే కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో వెంకటేష్ సంతోష్,ఉపేందర్,రేష్మ, లలిత, భవాని, ఉదయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.